www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
ఆదివారం | 16 | నవంబర్ | 2025
పేజీలు : 8

## నేడు అభ్యుదయ రచయితల సమావేశం




**ప్రజాపక్షం/ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మం జిల్లా అభ్యుదయ రచయితల సమావేశం ఈనెల 16న ఆదివారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ నేడొక ప్రకటనలో తెలిపారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమాన్ని ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు పార్టీ పాత్ర, సాధించిన విజయాలు, చారిత్రాత్మక పోరాట ఘట్టాలను నేటి తరానికి తెలియజేసేందుకు పాటలు, కవితలు, ప్రత్యేక కథనాలను రూపొందించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా ప్రత్యేక సంచికను విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. అభ్యుదయ కవులు, రచయితలు, వామపక్ష అభిమానులు ఈ సమావేశానికి హాజరు కావాల్సిందిగా ఆయన తెలిపారు.

# అద్దె బస్సులు ఆపేస్తారట..!

-అధిక బరువుతో బస్సులు ఆగమవుతున్నాయి
-అద్దె బస్సు యజమానుల హెచ్చరిక





**ప్రజాపక్షం/ఖమ్మం :** రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రవేశపెట్టిన ఉచిత బస్సుతో కోట్లాది మంది ప్రయాణికులు లబ్ది పొందుతున్నప్పటికీ ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని ఇబ్బందులు తప్పటం లేదు. ఉచిత బస్సు తర్వాత ఆర్టిసి బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. కానీ అదే స్థాయిలో బస్సుల సంఖ్య, ఆర్టిసి సిబ్బంది పెరగలేదు. పురుషులకు ప్రయాణించేందుకు అవకాశం దక్కకపోగా ఆర్టిసి పరిధిలోని ఎక్స్‌ప్రెస్ సర్వీసులు, పల్లెవెలుగు బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. బస్సు సామర్థ్యానికి మించి ప్రయాణికులు బస్సులో ప్రయాణిస్తుండడంతో తరచూ ప్రమాదాలు జరగడమే గాక బస్సులు మరమ్మతులకు

మిగతా 2లో..

## పరిసరాల పరిశుభ్రతతో మెరుగైన ఆరోగ్యం



-నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలి
-లకారంలో చేప పిల్లలను విడుదల చేసిన మంత్రి తుమ్మల

2లో..

## బిర్సా ముండా ఆదివాసి స్వేచ్ఛా హక్కుల సంహగర్జన

- గిరిజన సంక్షేమంలో చక్కటి పురోగతి
- మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్

2లో..



### కూనంనేని నేతృత్వంలో
# నిరుద్యోగుల వర వేదిక

**కొత్తగూడెం క్లబ్‌లో నేడే మెగా జాబ్ మేళా**

- తరలి వస్తున్న 65కి పైగా కంపెనీలు
- మూడు వేల ఉద్యోగాల కల్పనే ధ్యేయం
- ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న ఐదు వేల మంది
- హాజరుకానున్న ఉప ముఖ్యమంత్రి భట్టి

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** సింగరేణి సంస్థ సౌజన్యం, శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో కొత్తగూడెం క్లబ్ వేదికగా నేడు జరిగే మెగా జాబ్ మేళా నిరుద్యోగుల వర వేదిక కానుంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశారు. జాబ్ మైళాకు రిజిస్ట్రేన్ ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. ఈ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం క్యూర్ కోడ్ కూడా రూపొందించారు. ఈ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా రిజిస్ట్రేషన్ ఫామ్ ఓపెన్ అవుతుంది. తద్వారా నిరుద్యోగులు పూర్తి వివరాలతో నమోదు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ సౌకర్యమే కాకుండా ఆఫ్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకునేందుకు కొత్తగూడెం క్లబ్ వద్ద వేర్వేరుగా రెండు కౌంటర్లను ఏర్పాటు చేశారు. అప్పటికప్పుడు తమ పేర్లను నమోదు చేసుకున్న వారు కూడా జాబ్‌మేళాలో పాల్గొనేందుకు వెసులుబాటు కల్పించారు. ఈ జాబ్‌మేళాకు

మిగతా 2లో..



# అద్దె బస్సులు ఆపేస్తారట..!

(మొదటిపేజీ తరువాయి)

గురవుతున్నాయి.

**సిబ్బంది ఇబ్బందులు...**

మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేసిన తర్వాత ఆర్టిసి సిబ్బంది బాధలు వర్ణణాతీతం. డ్రైవర్లు ఒక రకమైన ఇబ్బందులు పడుతుండగా కండక్టర్లది మరో రకమైన ఇబ్బంది. బస్సు సామర్థ్యానికి మించి బస్సులో ప్రయాణికులు ఉండడంతో బస్సు ఆపిన బస్సులోకి ఎక్కే అవకాశం లేదని స్టేజీలలో ఆపకుండ వెళ్తున్న డ్రైవర్లపై ప్రయాణికులు దాడులకు దిగుతున్నారు. తిరుగు ప్రయాణంలో డ్రైవర్లను నిలదీసి దాడికి యత్నించిన ఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా అనేకం చోటు చేసుకున్నాయి. అంతేకాకుండా సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఉండడంతో ఓవర్ లోడ్‌తో నడపడం ఇబ్బందిగా మారుతుందని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరచూ టైర్లు పగిలిపోవడం, ఇంజన్లు మరమ్మతులకు రావడంతో ఇబ్బందులు పడుతున్నారు. కండక్టర్లు కిక్కిరిసిన ప్రయాణికులతో ఇక్కట్లు పడుతున్నారు. కాలు మోపేందుకు సందు లేకున్నా ఎగబడుతుండడంతో ఏమి చేయాలో అర్థం కావడం లేదు. బస్సులో ఆ చివరి నుంచి ఈ చివరికి టిక్కెట్లు ఇచ్చుకుంటూ ఈ దరికి రావడానికి అరగంటకు పైగా పడుతుందని కండక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల సంఖ్య పెరిగిన అందుకు అనుగుణంగా ఆర్టిసి యాజమాన్యం సిబ్బంది నియామకాలు జరపలేదు. గడిచిన 20 మాసాల కాలంలో పెరిగిన ప్రయాణికుల సంఖ్యతో సిబ్బంది అవస్థలు పడుతున్న యాజమాన్యం మాత్రం దానిని గురించి ఆలోచించే పరిస్థితిలో లేదు.

**అద్దె బస్సు యజమానుల హెచ్చరిక...**

ప్రయాణికుల సంఖ్య పెరిగి బస్సులు నడపలేని పరిస్థితి ఏర్పడుతుందని బస్సు నిర్వహణకు ఆదాయానికి మించి ఖర్చు చేయాల్సి వస్తుందని ఈ పరిస్థితుల్లో బస్సుల సంఖ్యను పెంచితే తప్ప ఆర్టిసిలో అద్దె బస్సులను నడపడం సాధ్యం కాదని బస్సు యజమానులు అధికార యంత్రాంగానికి ఇప్పటికే తెలియజేశారు. 24వ తేదీ నుండి అన్ని డిపోల్లోనూ అద్దె బస్సులను నిలిపివేస్తామని అద్దె బస్సు యజమానుల అసోసియేషన్ తెలిపింది. ఖమ్మం రీజియన్ పరిధిలో ఆరు డిపోలు ఉండగా వాటి పరిధిలో 109 పల్లె వెలుగు, 112 ఎక్స్‌ప్రెస్ అద్దె బస్సులు ఉన్నాయి. ఖమ్మం డిపోలో 33 పల్లె వెలుగు, 28 ఎక్స్‌ప్రెస్‌తో కలిపి మొత్తం 61 అద్దె బస్సులు ఉండగా మధిర డిపో పరిధిలో 23 బస్సులు ఉండగా అందులో ఎనిమిది పల్లెవెలుగు, 15 ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయి. సత్తుపల్లి డిపోలో 28 పల్లెవెలుగు, 26 ఎక్స్‌ప్రెస్ బస్సులు ఉన్నాయి. భద్రాచలం డిపోలో ఏడు పల్లెవెలుగు, 15 ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఉన్నాయి. కొత్తగూడెం డిపో పరిధిలో 20 పల్లె వెలుగు, తొమ్మిది ఎక్స్‌ప్రెస్ సర్వీసులు, మణుగూరు డిపో పరిధిలో 13 పల్లెవెలుగు, 19 ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఉన్నాయి. ఈ బస్సు యజమానులతో చర్చించని పక్షంలో ఈనెల 24 నుండి బస్సులు నిలిచిపోయే అవకాశం ఉంది. పెద్ద సంఖ్యలో ప్రైవేటు బస్సులు ఉన్నందున వాటిని నిలిపివేస్తే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడక తప్పదు. ఆర్టిసి యాజమాన్యం ఇప్పటికైనా అద్దె బస్సు యజమానులతో చర్చించడంతో పాటు కొత్త బస్సులను ఏర్పాటు చేయడం, సిబ్బంది నియామకం జరిపితే తప్ప ఈ సమస్యకు పరిష్కారం లేదు.

# కూనంనేని నేతృత్వంలో నిరుద్యోగుల వర వేదిక

(మొదటిపేజీ తరువాయి)

దిగ్గజ సాఫ్ట్‌వార్, మోటార్ రంగ సంస్థలతో పాటు సుమారు 65కి పైగా కంపెనీలు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తరలివస్తున్నాయి. ఒక్కొక్క అభ్యర్థి ఐదు కంపెనీల్లో ఇంటర్వ్యూకు హాజరయ్యేందుకు ప్రాంగణంలో పాస్ సౌకర్యం కల్పించారు. రిజిస్ట్రేన్ చేసుకున్న ప్రతీ ఒక్కరికీ పాస్ ఇవ్వనున్నారు. ఉద్యోగాలకు ఎంపికైనా వారికి అక్కడక్కడి జాయినింగ్ లెటర్లు ఇచ్చే ఏర్పాట్లు కూడా చేశారు. కొత్తగూడెంలో నిర్వహించే జాబ్ మేళా నిరుద్యోకులకు వరంగా మారనుంది. సుమారు మూడు వేల మందికి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశిరావు నేతృత్వంలో కార్యచరణ రూపొందించారు. ఇప్పటికే జాబ్ మేళా కోసం సుమారు 5 వేల మందికి పైగా తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఆదివారం నాటికి ఆ సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది. ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాబ్ మేళాకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరై ప్రారంభిస్తారు.అదే విధంగా సింగరేణి సి అండ్ ఎంపి బలరామ్ నాయక్, డైరెక్టర్ పా గౌతం ప్రోట్లు హాజరవుతున్నారు. జాబ్‌మేళాపై విస్తృత ప్రచారంలో భాగంగా ఆటోల ద్వారా ప్రచారం చేస్తున్నారు. మరో ప్రక్క సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. జాబ్‌మేళా కోసం కొత్తగూడెం క్లబ్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు సుమారు 60కి పైగా కౌంటర్లు ఏర్పాటు చేశారు. జిల్లా నలుమూలల నుండి వచ్చే వారి కోసం సదుపాయాలు కల్పించారు. హైదరాబాద్ వంటి మహానగరాలకు ఉద్యోగాల వేట కోసం వెళ్లి కంపెనీల చుట్టూ తిరిగి అలిసిపోయే పని లేకుండా కొత్తగూడెం కేంద్రంగా సింగరేణి సంస్థ సౌజన్యంతో కొత్తగూడెం ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో జరిగే ఈ మెగాజాబ్ మేళా ఓ సువర్ణ అధ్యాయంగా మిగిలిపోతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం షాలేమ్‌రాజ్‌తో కలిసి జాబ్‌మైళా ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో మెరుగైన ఆరోగ్యం

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం బాగుంటుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని లకారం ట్యాంక్ బండ్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ లతో కలిసి చేప



పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఖమ్మం నగరంలో అంతర్గతంగా పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. పారిశుధ్య నిర్వహణలో స్థానిక ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలన్నారు. గోళ్లపాడు ఛానెల్, లకారం చెరువు, డంప్ యార్డ్, కలెక్టరేట్, బస్టాండ్ పరిస్థితులను అప్పటి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అవసరమైన నిధులు మంజూరు చేయించి బాగు చేయడం జరిగిందన్నారు. రోడ్ల విస్తరణకు ప్రజలు సహకరించాలన్నారు. రహదారుల విస్తరణతో అభివృద్ధి వేగంగా జరుగుతుందని వ్యాపారాలు బాగుంటాయన్నారు. లకారం చెరువు బాగు చేస్తే నగర ప్రజలు సాయంత్ర సమయంలో ఆహ్లాదంగా గడిపేందుకు ఒక వేదిక దొరికిందన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్కును సైతం అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్లాస్టిక్,చెత్తను డ్రైనేజీల్లో వేయడం వల్ల దోమలు వ్యాప్తి చెందిన డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు వస్తాయని మనం సంపాదించినదంతా ఆసుపత్రుల పాలవుతుందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మన ఆరోగ్యం బాగుంటుందన్నారు. పిల్లలను బాగా చదివించుకోవాలన్నారు. ఖమ్మంలో మంచి రెసిడెన్షియల్ పాఠశాలలు, వైద్య, ఇంజనీరింగ్ కళాశాలలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఖమ్మం ఖిల్లాకు రోప్‌వే నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. ధంసలాపురంకు మురుగు నీరు వెళ్లకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం చేప పిల్లలను రాయితీపై అందిస్తుందని మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 3.5 కోట్ల చేప పిల్లలను నీటి వనరులలో 224 మత్స్య సహకార సంఘాల ఆధ్వర్యంలో వంద శాతం సబ్సిడీతో విడుదల చేస్తున్నామన్నారు. లకారం ట్యాంక్‌బండ్‌లో 82,500 చేప పిల్లలను విడుదల చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నియోజక వర్గ పరిధిలో 17 లక్షల చేప పిల్లలను ఉచితంగా విడుదల చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రమాదాల్లో మృతి చెందిన మత్స్య కార్మికులు కొత్తగూడెం ధంసలాపురంకు చెందిన కనకయ్య, రఘునాథపాలెంకు చెందిన మంగయ్య కుటుంబాలకు గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ క్రింద ఐదు లక్షల చొప్పున బీమా చెక్కులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, ఇంచార్జ్ కార్పోరేషన్ కమిషనర్ డా॥ పి.శ్రీజ, డిసిసిబి ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, స్థానిక కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, మత్స్యశాఖాధికారి శివప్రసాద్, జిల్లా నీటి పారుదల అధికారి వెంకట్రామ్, ఖమ్మం ఆర్డివో జి. నర్సింహారావు, ఇరిగేషన్ ఈఈ అనన్య, నగర పాలక సంస్థ సహాయ కమిషనర్ అనిల్‌కుమార్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, అధికారులు పాల్గొన్నారు.

**మంచుకొండలో పర్యటించిన మంత్రి తుమ్మల...**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రఘునాథపాలెం మండలం మంచుకొండలో పర్యటించారు. మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్మించిన అదనపు గదులను మంత్రి తుమ్మల ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు బజార్‌ను ప్రారంభించారు.

# బిర్షా ముండా ఆదివాసి స్వేచ్ఛా హక్కుల సంహగర్జన

**ప్రజాపక్షం/భద్రాచలం :** గిరిజనుల కోస ం చిన్న తనంలోనే గళం విప్పి ఐఖ్యతే శక్తి అని ఆంగ్లేయులతో పోరాడిన మహోన్నత వ్యక్తి బిర్ష ముండా అని రాష్ట్ర షెడ్యూల్ట్ కులాల అభివృద్ధి, గిరిజన, మైనార్టీ సంక్షేమ వికలాంగులు, వయోవృద్ధులు, లింగమార్పిడి సాధికారిత శాఖామాత్యులు అల్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. శనివారం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవన్లో రాష్ట్రస్థాయి జెన్‌జాతీయ గౌరవ దివస్,. 150 జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యాతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జ్యోతిప్రజ్వలన చేసి మహనీయుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిర్ష ముండా గిరిజన తెగకు చెందిన సాధారణ కుటుంబంలో జార్ఖండ్‌లో జన్మించాడని, చిన్నతనం నుండే అసాధరణ నాయకత్వ లక్ష ణాలు చూపించాడని చెప్పారు. దర్తి అబ్బాఆద్యాత్మిక సామాజిక నాయకత్వం గిరిజనులు ఆయనను భూమాత తండ్రిగా గౌరవించారని చెప్పారు. సంస్కృతి భక్తి సమాజిక ఉద్యమం కోసం గిరిజన పోరాటాలన్నింటిని సంఘటితం చేశారని చెప్పారు. భూమి హక్కుల కోసం ఆయన బ్రిటీష్ వారితో పోరాటాలు నిర్వహించారని చెప్పారు. బ్రిటీష్ వారు జైల్లో పెట్టారని, కేవలం 25 ఏళ్ల వయస్సులోనే అమరుడయ్యాడని చెప్పారు. ఆయన చిరత్రను బాహ్య ప్రపంచానికి మరింతగా తెలిసేందుకు కేంద్రప్రభుత్వం జన జాతీయ గౌరవదివస్‌గా ప్రకటించారని చెప్పారు.గిరిజన సంక్షేమ రంగంలో తెలంగాణ రాష్ట్ర ఎంతో పురోగతి సాధించిందని, రాష్ట్రంలో 2145 గిరిజన విద్యా సంస్థల్లో విద్యార్థులకు చదువులు చెబుతున్నారని, పదోతరగతిలో గిరిజన విద్యార్థులకు ఫలితాలు వస్తున్నాయని, ఎంట్రన్స్ పరీక్షల్లో ప్రతిభ కనబరుస్తున్నారని, గిరిజన విద్యార్థుల విదేశీ చదవులకు తోడ్పాటు అందుతుందని, కళ్యాణలక్ష్మి పథకంతో కుటుంబాలకు భరోసా తగ్గుతుందని, గిరిజన మారుమూల గ్రామాల్లో మౌళిక సదుపాయాలు, రోడ్లు,విద్యుత్ వంటి సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ట్రైకర్ ద్వారా గిరిజన నిరుద్యోగ యువతకు రూ.30వేల కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఐఎస్‌బితో కలిసి ఎస్టి ఇంటర్ ప్రిన్సుషిప్, ఇన్నోవేషన్ ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. పోడు భూములకు పట్టాలిచ్చామని, గిరిజన ప్రాంతాల్లో గిరిజన మ్యూజియంల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ప్రోత్సాహాన్ని ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతీ గిరిజన కుటుంబం స్వాభిమానం, భద్రతగా నివశించేందుకు అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. నీట్, జేఇఇలో ఉత్తమ ఫలితాలు సాధించి వేర్వేరు ప్రాంతాల్లో చదువుతున్న వారికి ల్యాబ్ ట్యాప్‌లను మంత్రి అందించారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా మంత్రికి పట్టణంలో గిరిజన సాంప్రదాయ నృత్యాలు, వేషధరణల నడుమ జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓల ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపి బలరామ్ నాయక్, పినపాక, ఇల్లెందు ఎంఎల్‌ఏలు పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, గి.సం.శా అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, టిసిఆర్‌టిఐ డైరెక్టర్ సమజ్వాల, అసిస్టెంట్ డైరెక్టర్ పివి పద్మ, జిఎం శంకర్ రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ పిఓ రాహుల్, ఏఎస్‌పి విక్రాంత్ కుమార్ సింగ్, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, ఏపిఓ డేవిడ్ రాజ్, ఐటిడిఏ యూనిట్ అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

**ప్రజాపక్షం/ఖమ్మం లీగల్ :** ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ విజయవంతమైంది. శనివారం ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ లోక్ అదాలత్‌కు ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.




రాజగోపాల్ హాజరై మాట్లాడారు. కక్షిదారులు లీగల్ పేషంట్లుగా అనుకోవాలని వారు ఏదో ఒక అన్యాయంతో బాధపడటం వల్ల కోర్టుకు వస్తారన్నారు. రోగి ఆలస్యంగా వచ్చాడని చికిత్స చేయకుండా పంపించకూడదని అలాగే వాళ్ల అన్యాయాల గాయాలకు న్యాయమనే చికిత్స చేసి పంపాలని అప్పుడే కోర్టులకు గౌరవం పెరుగుతుందన్నారు. సత్వరం ఉచిత న్యాయం చేయాలని అందుకోసం లోక్ అదాలత్‌కు రావాలని కోరారు. జడ్జిలు, న్యాయవాదులు అందరూ ఇందుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వి. అపర్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

**-కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్**





**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం ముసలిమడుగు గ్రామంలో శనివారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని దుర్గాప్రసాద్ పరిశీలించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారులతో భవనాల నిర్మాణం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్‌కు సన్మానం చేశారు. అనంతరం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధికి వారు ఎదుగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని అర్హుడైన పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన కొనసగుతుందని, ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును అభినందిస్తున్నారని, మరిన్ని సంక్షేమ పథకాలు ప్రభుత్వం తీసుకొస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా వ్యవాసయ మార్కెట్ చైర్మన్ గంగారావు, కాంగ్రెస్‌నాయకులు వీరంశెట్టి సీతారాములు, తడికమళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మినేని రమేష్‌కి సిపిఐ ఘన నివాళి

**ప్రజాపక్షం/ బోనకల్ :** మండలంలోని రాయన్నపేట గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు బొమ్మినేని హన్మంతరావు తనయుడు సిపిఐ సానుభూతిపరుడు బొమ్మినేని రమేష్(44) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. శనివారం సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి ఆయన మృతదేహంపై పార్టీ పతాకాన్ని కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రమేష్ స్థానిక ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల విజయం కోసం కృషి చేసే వాడని కొనియాడారు. ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనే వాడని అన్నారు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి, సమితి సభ్యులు బత్తినేని నీరజ, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాగ ప్రసాదరావు, కిలారి సురేష్, కాంగ్రెస్ మండల నాయకులు కళ్యాణపు నాగేశ్వరరావు, చావా నాగేశ్వరరావు, బిఆర్‌ఎస్ నాయకులు



జంగా రవికుమార్, వల్లెబోయిన కొండలరావు, టిడిపి బరకయ్య, తూము పుల్లయ్య, సిపిఐ నాయకులు ఏలూరి పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు వల్లెబోయిన జానయ్య, వల్లెబోయిన వీరభద్రం, తోటపల్లి ఆనందరావు, మరీదు వెంకటేశ్వర్లు, ఏదుళ్ల సత్యం, మరీదు హన్మంతరావు తదితరులు ఉన్నారు.

# లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

**-ఇందిరా మహిళా డెయిరీపై సమీక్షించిన కలెక్టర్**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఇందిరా మహిళా డెయిరీ రెండవ విడత లబ్ధిదారుల ఎంపిక, నిర్వహణపై అదనపు కలెక్టర్ పి.శ్రీజతో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా డెయిరీ మెరుగ్గా నిర్వహించేందుకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్, మేనేజర్లుగా ఎంబిఏ అభ్యర్థులను అవుట్‌సోర్సింగ్ విధానంలో నియమించేందుకు వీలుగా అడ్మిన్ బడ్జెట్ ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. భవిష్యత్తులో ఐదువేల మంది లబ్ధిదారులకు రెండు పశువుల చొప్పున 10వేల పశువులు పంపిణీ చేసే నేపథ్యంలో దానికి అనుగుణంగా పాల కొనుగోలు, విక్రయం వంటి పనులను పర్యవేక్షించేందుకు కట్టుదిట్టమైన మేనేజ్‌మెంట్‌ను సిద్ధం చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎంపిడివోలు జాగ్రత్తలు పాటించాలన్నారు. పశువులు, ఇతర పరికరాలు, దుర్వినియోగం కాకుండా చూడాలన్నారు. నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. ప్రస్తుతం పశువుల యూనిట్ల పంపిణీ ప్రతి మండల పరిధిలో 50 మంది లబ్ధిదారుల చొప్పున ముందుగా ఎంపిక చేయాలన్నారు. పశువుల కొనుగోలులో ఎటువంటి తప్పులు జరిగినా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. పాడి పశువుల కోసం పశువుల షెడ్డు నిర్మించేలా చూడాలన్నారు. పాడి పశువుల కొనుగోలులో లబ్ధిదారులు కూడా భాగస్వామ్యం కావాలని వారి అనుమతితోనే కొనుగోలు ఫైనల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పశువుకు తప్పనిసరిగా బీమా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో సన్యాసయ్య, జిల్లా పశుసంవర్థక శాఖాధికారి శ్రీనివాసరావు, ఈడి ఎస్సి కార్పోరేషన్ నవీన్‌బాబు, మధిర నియోజక వర్గ ఎంపిడివోలు, ఎపిఎంలు, డిపిఎంలు, డెయిరీ ఏపివో, అధికారులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ వద్ద రైతుల ఆందోళన

**అధికారుల తీరుపై మండిపాటు**





**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ముందు వచ్చిన తమ ధాన్యం కాకుండా వెనుక వచ్చిన వారి ధాన్యాన్ని కాంటాలు పెట్టి తరలిస్తున్నారని, అధికారులు పక్షపాత ధోరణి వ్యవహారంతో తాము ఇబ్బందులు పడుతున్నామని పిఏసిఎస్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు రైతులు. మండల పరిధిలోని గంగారం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ముందుగా వచ్చిన వారి ధాన్యాన్ని కాంటాలు వేయకుండా రెండు రోజుల క్రితం తీసుకొచ్చిన ధాన్యాన్ని కాంటాలు వేసి తరలిస్తున్నారని రైతులు పాకనాటి శ్రీనివాసరావు, చీపు సూర్యనారాయణలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఈ నెల 5న కోత కోసి దాన్యాన్ని బేతుపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంకు తరలించి ధాన్యాన్ని ఆరబెట్టామని, తేమ శాతం లేకుండా చూసుకుని గన్ని బ్యాగులు కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా అధికారులు గన్ని బ్యాగులు ఇవ్వకుండా తాత్సారం చేశారని, ఈ క్రమంలో గత రెండు, మూడు రోజుల క్రితం కొనుగోలు కేంద్రాలకు దాన్యాన్ని తరలించిన రైతులకు గన్నీ బ్యాగులు అందించారని, పది రోజులు కావస్తున్నా ఎందుకు తమకు గన్నీ బ్యాగులు ఇవ్వకుండా, తమ దాన్యాన్ని కాంటాలు పెట్టకుండా చేశారో అధికారులు తెలపాలని సొసైటీ కార్యదర్శిని ప్రశ్నించారు. అధికారులు పక్షపాత దోరణి వ్యవహారంతో గత పది రోజుల నుండి తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తక్షణమే తమ ధాన్యానికి కాంటాలు వేసి తరలించాలని డిమాండ్ చేశారు. రైతుల ఆరోపణలపై సొసైటీ కార్యదర్శిని వివరణ కోరగా ఇప్పటికే 90 శాతం ధాన్యం కొనుగోలు చేసి లారీల ద్వారా తరలించడం జరిగిందని మిగిలిన 10 శాతం రెండు, మూడు రోజులలో పూర్తవుతుందని, రైతుల ఆరోపణలలో వాస్తవం లేదన్నారు.

# షుగర్ వ్యాధిపై అవగాహన

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్, అశ్విని ఆధ్వర్యంలో మధుమేహం షుగర్ వ్యాధిపై శనివారం అవగాహన సమావేశం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధికారి మాట్లాడుతూ ప్రజల్లో వేగంగా విస్తరిస్తున్న షుగర్ వ్యాధి పట్ల ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, వ్యాధి లక్షణాలైన అతిమూత్రం అధిక దాహం, అధిక ఆకలి, బరువుతగ్గడం, అస్పష్టమైన చూపు వంటి లక్షణాలు ఉన్నప్పుడు షుగర్ వ్యాధిగా అనుమానించి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. పరీక్షల్లో వ్యాధి నిర్ధారణ అయితే క్రమం తప్పకుండా ముందులు తీసుకుంటూ రక్తంలో చక్కెర స్థాయిలు ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలని,




30 సంవత్సరాల వయస్సు పైబడిన వారందరూ షుగర్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అరోగ్యమైన జీవన శైలి నిత్యం, వ్యాయామం, పండ్లు, తృణ ధాన్యాలు, ప్రొటీన్ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కాంతమ్మ, పిహెచ్‌ఎస్ పద్మావతి, సూపర్‌వైజర్లు వేణుగోపాల్, లతాశ్రీ, స్టాఫ్ నర్సులు, హెల్త్ అసిస్టెంట్‌లు ఎంఎల్ హెచ్‌పిలు, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఈ నర్సరీకి దిక్కెవరో..?

**- పది రోజులుగా నీళ్లు లేక ఎండుతున్న మొక్కలు**



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మంరూరల్ మండలం చింతపల్లి గ్రామంలోని నర్సరీ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచింది. వృక్షాలుగా పెరిగి, వాతావావరణ సమతుల్యతను కాపాడేందుకు పెరగాల్సిన మొక్కలు...మొక్క దశలోనే ఎండిపోతున్నాయి. పదిరోజులుగా మొక్కలకు నీరు పెట్టకపోవడంతో పచ్చగా కళకళలాడాల్సింది పోయి ఎండిమొఖం పట్టాయని ప్రజలు పేర్కొంటున్నారు. అయినప్పటికీ అధికారులకు పట్టకపోవడం నిలువెల్ల నిండిన నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపిస్తుంది. ప్రధానంగా నర్సరీ పర్యవేక్షణను గాలికొదిలేయడంతో అధ్వానంగా మారిందన్న ఆరోపనలు వెల్లువెత్తుతున్నాయి. ఇలా అధికారుల సాక్షిగా ప్రజాధనం వృధా కావడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొక్కలు ఎండిపోవడానికి కారకులైన బాధ్యులపై ఉన్నత స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# అంగన్‌వాడీకి దుప్పట్లు అందజేత



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మంరూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో అంగన్వాడీ సెంటర్‌కు బిజెపి మండల అధ్యక్షుడు జాటోత్ మధునాయక్ శనివారం వితరణ చేశాడు. పిల్లలు కూర్చోవడానికి చాపలు, కప్పుకోవడానికి దుప్పట్లు, తినేందుకు బిస్కెట్లు, చాక్లెట్లు అందజేశాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..అంగన్వాడీ సెంటర్‌లో పిల్లలకు ఎటువంటి అవసరం ఉన్నా తన వంతుగా సహాయాన్ని అందజేస్తానని పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, ఆయా, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణం

**నిలిపిన అధికారులు**



**ప్రజాపక్షం/పెనుబల్లి:** వియం బంజర లో నిబంధనలకు విరుద్ధంగా నాలుగు అంతస్తుల భవన నిర్మాణం కొంసాగుతుంది. ఈ విషయం పై పంచాయతీ అధికారులు అనేక సార్లు నోటీసులు ఇచ్చామని అయినా ఇంటి యజమాని తన వద్ద ఉన్న అనుమతులను చూపించలేదని తెలిపారు శనివారం తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ అన్నపుర్ణ, ఎంపీవో జోష్ణ దేవి, పంచాయితీ కార్యదర్శి, జిపిఓ లు భవన నిర్మాణం పరిశీలించి అనుమతి పత్రాలు అడిగారు. యజమాని లేకపోవటం తొ అనుమతి పత్రాలు ఆధారాలు చూపించాలని తహశీల్దార్ తెలిపారు. అంతవరకూ నిర్మాణం అపాలని ఆదేశించారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన కందాళ



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** మండల పరిధిలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి పరామర్శించారు. మొదట సుబ్లేడు క్రాస్ రోడ్డులోని మాదిరిపురం స్టేజిలో నూతన చిరు వ్యాపారాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం తెట్టెలపాడులోని తోడేటి నాగమణి తన వ్యవసాయ క్షేత్రంలో ప్రమాదవశాత్తు డ్రిప్పు మూత తగిలి చికిత్స పొందుతూ మృతి చెందగా ఆయన నాగమణి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం పిండిప్రోలు గ్రామంలోని ఆర్టిసి డ్రైవర్ కట్టోజు రామ్మూర్తి మాతృమూర్తి గోవిందమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు భాషబోయిన వీరన్న, తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకురి రాజు, ఆర్మి రవి, మాజీ సర్పంచ్ మంచ నాయక్, ఎంపిటిసి పులుగుజ్జు వెంకటేశ్వర్లు, గ్రామశాఖ అధ్యక్షులు పరికపల్లి చంద్రశేఖర్,చామకూరి కిరణ్, కట్టోజు రామ్మూర్తి చామకూరి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# మృతుని ఖాతా నుండి రూ.3 లక్షలు మాయం

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** చనిపోయిన వ్యక్తి ఖాతా నుంచి ఫోన్ పే ద్వారా పలు దఫాలుగా రూ.3 లక్షలు మాయం చేశారు కేటుగాళ్ళు. విషయాన్ని ఆలస్యంగా గుర్తించిన కుటుంబ సభ్యులు లబోదిబోమంటూ సత్తుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకెళ్తే సత్తుపల్లి పట్టణంలోని హనుమాన్ నగర్ కు చెందిన ఆలేటి ప్రసాద్ (45) ప్రముఖ సర్వరాయ షుగర్స్ లో పని చేస్తూ, మూడు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. అయితే ఇటీవల కుటుంబ సభ్యులకు డబ్బులు అవసరం కావడంతో బ్యాంకుకు వెళ్లి ఆలేటి ప్రసాద్ అకౌంట్ బ్యాలెన్స్ చెక్ చేపించగా, అకౌంట్లో ఉన్న నగదు మొత్తం అప్పటికే విత్ డ్రా అయిందని మేనేజర్ చెప్పడంతో కుటుంబ సభ్యులు ఖంగుతిన్నారు. ఆలేటి ప్రసాద్ అకౌంట్ లో నుండి ఫోన్ పే ద్వారా కొందరు దుండగులు రూ.3 లక్షల నగదును పలు దఫాలుగా అప్పటికే కాజేశారు. తక్షణమే తేరుకున్న కుటుంబ సభ్యులు సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం రాత్రి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఘనంగా తుమ్మల జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ దోమ ఆనంద్ బాబు ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జన్మదిన వేడుకల కేక్ ను చైర్మన్ దోమ ఆనంద్ బాబు కట్ చేసి మంత్రి తుమ్మలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రత్యేక లోక్ అదాలత్‌తో బాధితులకు లబ్ధి



ప్రజాపక్షం/కల్లూరు: ప్రత్యేక అదాలత్ తో పలు రకాల కేసులు మొత్తం 75 కేసులు లబ్ధి బాధితులకు లబ్ధి చేకూరిందని కల్లూరు ఎస్సై హరిత తెలిపారు. చాలా సంవత్సరాల నుంచి ఉన్న కేసులు బాధితులు ను పిలిచి అవగాహన సదస్సులు కార్యక్రమాలు నిర్వహించి చిన్న కేసులతో, కోర్టులు చుట్టూ తిరుగుతూ సమయం వృధా చేయడం పట్ల జీవితం లో సమయం వృధా అవుతుందని గత వారం రోజులుగా బాధితులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి 75 కేసులను రాజీమార్గమే రాజమార్గం అంటూ పరిష్కారం చేశారని తెలిపారు. క్రిమినల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కుటుంబ పరమైన వివాదాలు, వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ, అక్రమ విద్యుత్ తదితర కేసులు లో భాగంగా శనివారం పరిష్కారం అయ్యాయని సత్వరమే బాధితులకు న్యాయం కలిగిందని ఎస్సై హరిత తెలిపారు.

## మధ్యాహ్న భోజన కార్మికురాలు మృతి



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామంలో దొంగల ఈశ్వరమ్మ (60) శనివారం ఉదయం గుండె పోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. ఆమెకు నలుగురు పిల్లలు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, మండల ఏఐటియుసి నాయకులు దామాల దయాకర్‌రావు, మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు పాగా సత్యవతి, కంభంపాటి వెంకటలక్ష్మి లు ఆమె భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారము అందించడంలో విశేషమైన కృషి చేసిందని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రకారము పోషకాహారం అందించి గ్రామస్తుల మన్ననలు విద్యార్థుల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల మన్ననలు పొంది ఆదర్శంగా ఉందని అన్నారు. వారితో పాటు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చరవాణిలో పరామర్శించారు. అనంతరం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులు భౌతిక దేహాన్ని సందర్శించి కుటుంబంలో ఉన్న వారిని ఓదార్పును ధైర్యాన్నిచ్చారు.

## వరి పంట అవశేషాలు కాల్చొద్దు



ప్రజాపక్షం/కల్లూరు: వరి పంట అవశేషాలు కాల్చొద్దని వ్యవసాయ శాఖ అధికారిని రూప రైతులకు సూచించారు. వరి కోయలను కాల్చితే నేలలోని సేంద్రియ పదార్థాలు పోషకాలు నశిస్తాయి అన్నారు. నేలలో ఉన్న వానపాములు, సూక్ష్మ జీవులు వేడితో చనిపోతాయని, వాయు కాలుష్యం పెరిగి కార్బన్ ఉద్గారాలు వాతావరణ మార్పులకు దారితీస్తాయని, పొగ వలన శ్వాస సమస్యలు దగ్గు, కంటి మంటలు, ఊపిరితిత్తుల వ్యాధులు వస్తాయని, పొలంలో గాలి ప్రసరణ నీటి పారపాటు తగ్గి, తదుపరి పంట దిగుబడి పడిపోతుందని, క్రమేపి చౌడిభూమిగా మారుతుందని కోత తర్వాత వరి కోయలను కాల్చకుండా పొలంలోని ఉంచి చిన్న చిన్న ముక్కలుగా చేయాలని పొలంలో నీరు పెట్టి ట్రాక్టర్ రోటివేటర్‌తో 25 రోజులలో రెండుసార్లు దమ్ము చేస్తే వరిగడ్డి కుళ్ళిపంటకు సేంద్రియ కార్బనంగా అందుతుందని తర్వాత వరి నాట్లు వేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు, విస్తరణ అధికారులు గ్రామాల్లో రైతులకు అవగాహన సభలో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఏవో తెలిపారు.

## ఘనంగా బిర్సాముండా జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/అశ్వాపురం: మండల కేంద్రంలో గల చింతిర్యాల క్రాస్ రోడ్డు నందు ఆదివాసి కార్యాలయంలో ఆదివాసిల ముద్దుబిడ్డ, స్ఫూర్తి ప్రధాత బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను ఆదివాసి జేఏసి తరుపున మండల అధ్యక్షులు కల్లూరి నరసింహారావు నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టమని పాతికెళ్ళు అయినా రాకముందే ఆగ్లేయులపై పిడికిలి బిగించి పోరాటం చేసిన యోధుడు బిర్సాముండా అని, భారత ప్రభుత్వం నవంబర్ 15 తేదీన ఆయన జయంతి సందర్భంగా జన్ జాతీయ గౌరవ్ దివస్‌గా ప్రకటించిందని, బిర్సాముండా 1875లో జార్ఖండ్ ప్రాంతంలో ఉలిహాట్ గ్రామంలో జన్మించి 1894లో ఆగ్లేయులపై తన బృందంతో పోరాటం చేసి వారి ఆస్తులను కొల్లగొట్టి బ్రిటిష్ వారికి సింహ స్వప్నంగా తయారయ్యాడని తెలిపారు. 1990 జూన్ 9న ఆయన జైల్లో తుది శ్వాస విడిచారని తెలిపారు. బ్రిటిష్ వారి విష ప్రయోగం వలన ఆయన మృతి చెందినట్టు ఆధారాలు చెపుతున్నాయని అన్నారు. గిరిజన వీరులు స్వాతంత్రం కోసం తమ సంప్రదాయాల పరిరక్షణ కోసం పోరాడారని ఆ పోరుబాటలో బిర్సాముండా, కొమరం భీం, అల్లూరి సీతారామరాజు, కుదుముల పేదబయన్న, చెంచు మల్లు దొర, ఘటం దొర, వంటి వారు తమ ప్రాణాలను పణంగా పెట్టారని, అయినప్పటికీ కొందరి త్యాగాలకు చరిత్రలో సరైన స్థానం దక్కలేదని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు తోకల చంద్రశేఖర్, ఆదివాసి సీనియర్ నాయకులు చాప మూతయ్య, బండ్ల మునేశ్వరరావు, బోడిక వెంకటేశ్వర్లు, పోడియం అనిల్, చింత వెంకటేశ్వర్లు, యువత పాల్గొన్నారు.

## బట్టిలోనే మగ్గుతున్న వలస ఆదివాసి బతుకులు..!

**-శ్రమ దోపిడీ చేస్తున్న యజమానులు**
**-ట్రాక్టర్ బోల్తా మరణించిన కూలికి న్యాయం జరిగేనా..!?**





ప్రజాపక్షం/అశ్వాపురం: మండల పరిధిలోని నిర్వహిస్తున్న ఇటుక బట్టిలలో వలస ఆదివాసి కూలీల జీవితాలు బట్టిలోనే మగ్గుతున్నాయి. యజమానులు చేస్తున్న శ్రమదోపిడి, కూటి కోసం సొంత గ్రామాలన వదిలి రాష్ట్రాలకు వలస వచ్చిన పరిస్థితులను ఇసుక బట్టి యజమానులు ఆసరాగా చేసుకుంటున్నారు. వారు ఇక్కడికి వచ్చిన తర్వాత వారి పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉంటుంది. వారి ఆరోగ్యం, పిల్లల చదువులు, కూడు, గుడ్డ లాంటివి ఏమి పట్టించుకోకుండా కేవలం వారి శ్రమను మాత్రం దోచుకుంటున్నారు. బట్టిలలో సమయపాలన, సరైన కూలి ధర లాంటివి ఉండవు, ఇలా కూలీలను అన్యాయం చేయడం జరుగుతునే ఉన్నప్పటికి సంబంధిత అధికారులు మాముళ్ళ మత్తులో యజమానులకు ఊడిగం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక వేళ వీరికి అనుకొకుండా ప్రమాదాలు జరిగే వారిని పట్టించుకునే నాథుడే ఉండరనేది జరగమేరిగిన సత్యం. అశ్వాపురంలో శుక్రవారం జరిగిన సంఘటనలో ట్రాక్టర్ నడుపుకుంటూ ప్రమాదవ శాత్తు మరణించిన వలస కూలి కుటుంబానికి ఆసరా అయ్యేదెవరు, యజమానులకి కూలీలకు మధ్య బ్రోకర్లను పెట్టుకొని వారి జీవితాలతో ఆడుకుంటున్నారు. బట్టి యజమానులకు లేబర్ చట్టాలు వర్తించవా, కనీసం లేబర్ అధికారులు నిద్రపోతున్నారనే, ఇలా కూలీలకు న్యాయం చేయకుండా, వారి పిల్లలు బట్టిలలో బాల్యం మగ్గిపోతున్నా, శ్రమ దోపిడికి గురి అవుతున్నా నమ్ముకునీరెత్తినట్లుగా ఉండటం ఆందోళన కలిగిస్తుందని పలువురు విశ్లేషిస్తున్నారు. కార్మికుల శ్రమ దోపిడి చేస్తున్న యజమానులు నిబంధనలకు విరుద్ధంగా జోరుగా నడుస్తున్న ఇటుక బట్టీల దందాను అరికట్టాలరని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**శ్రమను దోచుకుంటున్న బట్టిల యజమానులు...**

అశ్వాపురం మండలంలో జరిగిన బట్టిల కూలీ మృతి యజమాని యొక్క నిర్లక్ష్యానికి దారి తీసిందని పలువురు చర్చించుకుంటున్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా వారితో వెట్టిచాకిరి చేయించడం వల్ల పని ఒత్తిడి ఆలోచన విధానంతో వాహనం నడుపుతూ ట్రాక్టర్ పల్టీ కొట్టిందని పలువురు పేర్కొంటున్నారు. మృతి చెందిన మృతుడికి వాహనం నడిపే సామర్థ్యం ఉన్నదా లేదా అదే విధంగా లైసెన్స్ ఉందా అనేది మాత్రం యజమాని తెలియదా, ఎందకంటే మృతుడికి కుటుంబం ఉంటుందని కనీసం లేబర్ చట్టాల నిబంధనలను అనుసరించి వారికి జనరల్ ఇన్సూరెన్స్ వంటివి చేయించి వారి కుటుంబానికి ఆది ఆసరాగా ఉంటుందని ఆలోచన లేకపోలేదు. కానీ ఆ యజమానులు వారికి ఇన్సూరెన్స్ చేయించారా లేదా అనేది ప్రశ్నార్థకంగా ఉంది. బట్టి వద్ద ఏ యజమాని కూడా నివసించడం లేదని, పట్టణాల్లో ఉన్న వారు దూరంగా ఉన్న వారు కూడా బట్టిల నిర్వహిస్తూ వారికి మాత్రం అన్యాయం చేస్తున్నారు. కనీసం రాత్రి సమయాల్లో వారికి ఏదైనా ప్రమాదం జరిగినా పట్టించుకునే నాథుడే లేని పరిస్థితులు ఉన్నాయి. మొత్తానికి బట్టిలలో వారు యజమానులు కూలీల శ్రమను దోచుకుంటున్నారని చెప్పవచ్చు. కార్మిక చట్టానికి లోబడి కార్మికులకు చెల్లించాల్సిన కూలీ కంటే తక్కువగా చెల్లించి ఇటుక బట్టిలో పని చేస్తున్న వారి శ్రమను యజమానులు దోచుకుంటున్నారు. 6 నెలల ఒప్పందం ప్రకారం వారికి వాయిదాల ప్రకారం జీతాలు చెల్లిస్తున్నారు. ఈ 6 నెలలలో వారు ఎలాంటి అనారోగ్యానికి గురైన, ప్రాణాలు పోయినా యజమానులు పట్టించుకోరు. బట్టిలలో పని చేసే కార్మికులకు కనీసం భీమా సౌకర్యం కల్పించాలన్న కనీసం ఇంగిత జ్ఞానం కూడా లేకుండా ధనార్జనే ధ్యేయంగా యజమానులు మానవత్వాని మరుస్తున్నారని పలువురు మండిపడుతున్నారు. ఇలాంటి బట్టిల నిర్వహిస్తున్న యజమానులపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడటంతో పాటు ఇటువంటి సంఘటనలు జరగటానికి సహకరిస్తున్న అధికారులపై కూడా కఠినంగా వ్యవహరించాలని, వలస కూలీ కుటుంబాన్నికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాలి




ప్రజాపక్షం/పాల్వంచ : పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని దానికి ప్రతీ ఒక్కరు కట్టుబడి ఉండాలని ప్రాజెక్టు ఆఫీసర్ బోడా నాగేశ్వరరావు అన్నారు. పాల్వంచ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలలో తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్డ్, ఎంఓఇఎఫ్‌సిసి, ఎన్‌జిపి మల్టిపర్పస్ అవేర్‌నెస్ సొసైటీ, పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల న్ఎస్ఎస్ మరియు ఇకోక్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఎకో బజార్‌ను బుధవారం నిర్వహించారు. ముందుగా ప్రాజెక్టు అధికారి, కళాశాల ప్రిన్సిపాల్ బోడా నాగేశ్వరరావు, పి. పద్మలు జ్యోతి ప్రజ్వలన చేశారు. దీనికి రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలో ఒక డిగ్రీ కళాశాలను ఎంపిక చేశారు.ఈ సంధర్భంగా కొత్తగూడెం గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల, సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కళాశాల, రామచంద్రా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థులు, ఔత్సాహికులు పర్యావరణ ఉత్పత్తులతో 20 స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ పర్యావరణ రక్షణ మన కర్తవ్యమన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రతీ ఒక్కరు పర్యావరణ దూతలుగా మారాలని, ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా సహజమైన వాటిని వినియోగించాలన్నారు. చెట్లను నాటి సంరక్షించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. భవిష్యత్‌లో కూడా ఇలాంటి కార్యక్రమాలని చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కో ఆర్డినేటర్ వేముల కామేశ్వరరావు,ఎన్. శ్రీదేవి,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జే. మాధవి, కొండలరావు, డి. రమేష్, టి. అరుణ కుమారి, నియాజ్, సూపరిండెంట్ విజయ ప్రసాద్, పొట్లపు శ్రీనివాసరావు, పారెల్లి శ్రీనివాస్, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మధుమేహ నివారణపై సదస్సులు, ర్యాలీలు




ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు మండల పరిధిలోని ప్రపంచ మధుమేహ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కల్లూరు వైద్యాధికారి నవ్య కాంత్, చెన్నూరు వైద్యాధికారిణి తబ సుమ్‌లు ఆధ్వర్యంలో గ్రామాలలో ప్రధాన రహదారులపై శనివారం ర్యాలీలు, సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మాట్లాడుతూ రెగ్యులర్‌గా రక్త పరీక్షలు చేయించుకోవడం వైద్యులు చెప్పిన మందులు తీసుకోవడం, ఉపవాసాలు మానివేయటం సొంత వైద్యం చేసుకోకుండా ఉండటం బరువును నియంత్రించుకోవడం పొగ, మద్యం సేవించడం మాని వేయడం, శరీర బరువును నియంత్రించుకోవడం, చక్కెర, స్వీట్లు, కూల్ డ్రింక్స్ మొదలైన వాటిని పూర్తిగా మానివేయటం, కూరగాయలు, ఆకుకూరలు, గింజలు ఎక్కువగా తీసుకోవడం ఒత్తిడి తగ్గించుకునే విధంగా ఉండటం, ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం మొదలైన వాటిని ప్రతిరోజు పాటిస్తూ, మంచి ఆహారం తీసుకొని జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఈ వ్యాధిని నియంత్రించుకోవచ్చు అని వైద్యాధికారులు బాధితులకు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా చెన్నూరు, కల్లూరు, పేరువంచ, చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి, ఎర్రబోయినపల్లి, ముచ్చవరం, బత్తులపల్లి తదితర గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవఖాన వైద్యులు సాకేత్, వినీత్, విశ్వాస్ లతో పాటు పర్యవేక్షకులు రామారావు, శ్రీకర్, డివిజనల్ జన గణాంకాల అధికారి చార్లెస్, అనూష, తదితరులు ఆశ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడి బయటకు పంపిస్తే చర్యలు..!

**-డీఈవో ముందస్తు అనుమతి తప్పనిసరి**
**-ప్రభుత్వ పాఠశాలలకు విద్యాశాఖ ఆదేశాలు**






ప్రజాపక్షం/నేలకొండపల్లి : పాఠ్య పుస్తకాలు మండల కేంద్రం కు వచ్చాయి...అయితే విద్యార్థులు తీసుకరావాల్సిందే...ఏకరూప దుస్తులు యంఆర్‌సీ కి వచ్చాయి...అయితే ఉపాధ్యాయుల వెంట విద్యార్థులు మండల కేంద్రం కు రావాల్సిందే...ఇవే కాదు విద్యార్థులను బడి ప్రాంగణం నుంచి బయటకు తీసుకెళ్లటానికి వీలు లేదు...తప్పని సరి అయితే ముందస్తుగా జిల్లా విద్యాశాఖాధికారి అనుమతి తీసుకోవాల్సిందే. అంతే కానీ విద్యార్థులను బయటకు తీసుకెళ్లటం ఇక నుంచి కుదరదు... నిబంధనలు ఉల్లంఘించి తీసుకెళ్లితే ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని విద్యాశాఖా ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ఇతర పనులకు బయటకు తీసుకెళ్లటానికి వీలు లేదని ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా వివిధ అవసరాల నిమ్మిత్తం జిల్లా లో పలు పాఠశాలలో బయటకు తీసుకెళ్లిన సందర్భాలలో ఏదైనా ప్రమాదాలు జరుగుతాయని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందుకే ప్రభుత్వం ఈ విషయం లో కఠినంగా ఉండాలని చర్యలు చేపట్టింది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారులకు విద్యాశాఖ నుంచి ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం జిల్లాలోని ప్రాథమిక పాఠశాలలు814, ప్రాథమికోన్నత పాఠశాలలు 191, ఉన్నత పాఠశాలలు 212, జిల్లా వ్యాప్తంగా మొత్తం 1217 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ప్రభుత్వం ఈ పాఠశాలల నుంచి ప్రాంగణం నుంచి విద్యార్థులను బయటకు తీసుకెళ్లవద్దని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థులను బయటకు పంపాలన్నా... లేదా వారిని తీసుకుని వెళ్లాలన్నా... ముందస్తు అనుమతి తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు (డీఎస్ఈ) డాక్టర్.నవీన్ నికోలస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాలను అన్ని మండల విద్యాశాఖాధికారులకు అందాయి. ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఉత్తర్వులు జారీ చేశారు.

**ప్రభుత్వం ఆదేశాలు అందాయి : బీ.చలపతిరావు, యంఈవో, నేలకొండపల్లి.**



పాఠశాల ప్రాంగణం నుంచి బయటకు తీసుకెళ్లాలంటే డీఈవో అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అదేశాలు అందాయి. ఈ మేరకు అన్ని పాఠశాలలకు ఆదేశాలు జారీ చేశాం. విద్యార్థులను బయటకు తీసుకెళ్లకుండా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించాం.

**బయట పనులు చెప్పకుండా మంచి నిర్ణయం : యం.లక్ష్మణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు, ఖమ్మం.**



ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థులకు బయటకు తీసుకెళ్లకుండా తీసుకున్న నిర్ణయం చాలా మంచింది. బయట పనులు చెప్పకుండా చాలా ప్రయోజనకరం. విద్యార్థులకు కేవలం చదువు మాత్రమే చెప్పాలని...ఇతర పనులు చెప్పకుండా చర్యలు తీసుకోవటం చాలా మంచి నిర్ణయం.

**ప్రభుత్వ విద్య బలోపేతంలో భాగం : పెంటమళ్ల పుల్లమ్మ, మాజీ సర్పంచ్, కోనాయిగూడెం.**



ప్రభుత్వ విద్య ను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక నిర్ణయాలు చేపడుతుంది. అందులో భాగంగానే విద్యార్థులను బయటకు తీసుకెళ్లకుండా చర్యలు చేపట్టింది. విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్య ను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. ప్రభుత్వ పాఠశాలల ను సద్వినియోగం చేసుకోవాలి.

## ఘనంగా బిర్సాముండా జయంతి వేడుకలు



ప్రజాపక్షం/పాల్వంచ : భారత స్వాతంత్ర్య ఉద్యమంలో బిర్సాముండా పాత్ర గొప్పదని నేటి యువత ఆయనను ఆదర్శమగా తీసుకొని ముందుకు సాగాలని పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఐక్యూసి కోఆర్డినేటర్ జే. మాధవి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ శ్రీదేవిలు అన్నారు. పాల్వంచ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలలో జనజాతీయ గౌరవ దివస్, భారత గిరిజన స్వాతంత్ర్య సమరయోధులు బిర్సాముండా 150వ, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా బిర్సాముండా చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర సంగ్రామంలో గిరిజనుల పట్టుదల, త్యాగస్పూర్తి, వీరత్వాన్ని గురించి తెలిపారు. ఈ సంధర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో స్వాతంత్ర్య ఉద్యమంలో భగవాన్ బిర్సాముండా పోరాటాలు, ఆదివాసీ జాతికోసం చేసిన త్యాగాలను వివరించారు. రాంజీద్ మజీ, సిధో కాన్హో, అల్లూరి సీతారామరాజు వంటి గిరిజన వీరుల పోరాట గాథలను తెలిపారు. గిరిజనులకు దేశ చరిత్రకు విడదీయరాని సంభంధం ఉందన్నారు. వారి త్యాగాల ఫలితంగానే మనకు నేడు స్వేచ్ఛా జీవనం కలిగిందని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేందుకు, సామాజిక న్యాయం, సమానత్వం లాంటి విలువలను పెంచేందుకు వ్యాస, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు టి. అరుణ కుమారి, శెట్టి స్వరూపరాణి, పొట్లపువ్వు శ్రీనివాసరావు, పారెల్లి శ్రీనివాస్, నియాజ్, బాబ్జి, విమల, దీపిక, కరీమ, హారిక, రమేష్, రాజ్‌కుమార్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు



ప్రజాపక్షం/ఏన్కూరు : మండల పరిధిలోని మూల పోచారం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శనివారం బిర్సా ముండా 150వ జయంతిని ఘనంగా నిర్వహించారు.బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు డిఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ బిర్సా ముండా ఒక గొప్ప ఆదివాసి గిరిజన నేత అని, స్వాతంత్ర్య సమరయోధుడు, ధర్మబోధకి ప్రతీకగా నిలిచారన్నారు. బ్రిటిష్, జమీందారుల పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహాపురుషుడు అన్నారు. హక్కులు, సంప్రదాయాల పరిరక్షణకు ఐక్యంగా ఉండాలని, విద్య, ఆధ్యాత్మికత, ఆరోగ్యం గురించి ప్రబోధించిన గొప్ప నాయకుడని, అడవిని, ఆదివాసుల్ని, దోపిడీ చేస్తున్న బ్రిటీష్ పాలనా దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప నాయకుడని కొనియాడారు. సామాజిక మార్పు పట్ల అవగాహన పెంచే ఆయన గిరిజన ప్రజల కోసం ఒక ఆధ్యాత్మిక నాయకుడిగా ఎదిగాడని, ఆయనను చాలా మంది ధర్తీ ఆభా (భూమాత కొడుకు) అని పిలిచేవారని అన్నారు.బిర్సా ముండాను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులను కోరారు. సంస్కృతిక కార్యక్రమాలు,వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ బి.రవి, ఉపాధ్యాయులు బి.శోభన్, బి.రవి, కె.శ్యామల, వి.రమేష్, బి.సింగ్యా, ఏ సుస్మిత,డి.వెంకటరమణ, జె.నాగేశ్వరరావు, ఎం.చంద్రావు, టి.హరియా నాయక్, డి.ఉష శ్రీ, సౌందర్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను కలిసిన రేసు ఎల్లయ్య



ప్రజాపక్షం/ఆళ్లపల్లి: ఆళ్లపల్లి మండల తహసీల్దార్‌గా నూతనంగా బాధ్యతలను స్వీకరించిన జగదీశ్వర ప్రసాద్‌ను శనివారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆళ్లపల్లి మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శాలువాతో తహసీల్దార్‌ను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కొమరం హనుమంతు, ఏఐటియుసి మండల అధ్యక్షులు కుంట సహదేవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిర్సా ముండా జయంతి



ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి: అన్నపురెడ్డిపల్లి మండలం ఎంపీడీవో కార్యాలయం నందు తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు గిరిజన స్వాతంత్ర సమర యోధుడు బిర్సా ముండా జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో మహాలక్ష్మి బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బిర్సా ముండాకు మరొక పేరు బిర్సా భగవాన్ భారతీయ ఆదివాసీ స్వతంత్ర సమరయోధుడు జానపద నాయకుడు ఇతడు ముండా గిరిజన జాతికి చెందిన వాడని, 19వ శతాబ్దంలో నేటి బీహార్ జార్ఖండ్ అటవీక ప్రాంతాలలో బ్రిటిష్ పాలకులు చేస్తున్న అరాచకాలపై మిలినేయర్ ఉద్యమానికి సారధ్యం వహించాడని, అప్పటికి ఈయన వయసు 22 సంవత్సరాలు మాత్రమే అని అతి చిన్న వయసులో పెద్ద ఉద్యమాలకు నాంది పలికినందుకు గాను భారత ప్రభుత్వం పార్లమెంట్ భవనంలో సెంట్రల్ హాల్ నందు ఇతని ఫోటోను ఉంచడం జరిగిందన్నారు. ఇతని స్ఫూర్తిగా తీసుకొని గిరిజనులు దేశభక్తితో పాటు దేశ అభివృద్ధికి తోడ్పడే దిశగా ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయితీ కార్యాలయాలలో బిర్సా ముండా జయంతి వేడుకలను కార్యదర్శిల సమక్షంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఈసీ వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది సావిత్రి, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగామంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి: అన్నపురెడ్డిపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ ఆధ్వర్యంలో గాంధీ కాంప్లెక్స్ నందు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి ముందుగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ, ప్రజల తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు బానోతు భీముడు, నాయకులు యాద వెంకన్న, చల్లా పుల్లయ్య, రంజాన్, వెంకన్న, దారా ప్రదీప్, కృష్ణ, దోసపాటి శంకర్‌రావు, పుల్లారావు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/అశ్వాపురం: తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకుని జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు బచ్చు వెంకటరమణ, మల్లెలమడుగు గ్రామ అధ్యక్షులు బారాజు సంపత్, మాదినేని రాంబాబు, గుర్రం చెన్నయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు మోసిన్, అశ్వాపురం మాజీ సర్పంచ్ పూసం కోటయ్య, గొల్లగూడెం మాజీ సర్పంచ్ తోట సత్యనారాయణ, వేముల విజయ్, శశికాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/ములకలపల్లి: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ములకలపల్లిలో తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకల సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇలాగే ఎన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో తుమ్మల నాగేశ్వరరావు ముందుంటారన్నారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జీవన శైలిలో మార్పులతో మధుమేహం నియంత్రణ

## -అవగాహన కార్యక్రమంలో కలెక్టర్



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : మానవ జీవనశైలిలో స్వల్ప మార్పులతో మధుమేహం నియంత్రణ సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్‌లో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా శనివారం మధుమేహం ఆరోగ్యకరమైన జీవనశైలిపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మధుమేహం సైలెంట్ కిల్లర్ లాంటిదని దీని నుంచి చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తూ మనల్ని, సన్నిహితులను కాపాడుకోవచ్చునన్నారు. షుగర్‌ను నిర్లక్ష్యం చేస్తే గుండె సంబంధిత వ్యాధులు, కిడ్నీ ఫెయిల్యూర్ వంటి తీవ్రమైన సమస్యలు వస్తాయని, షుగర్ శరీరంలో అన్ని అవయవాలను పాడు చేస్తుందన్నారు. ప్రతి రోజు కనీసం అరగంట సమయం నడకకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. షుగర్ నియంత్రణకు వైట్ రైస్ స్వీకరణ తగ్గించాలని, మన ఆహారంలో వేపుళ్లు లేకుండా చూసుకోవాలన్నారు. మన పూర్వీకులు తినే రాగులు, జొన్నలు, చిరు ధాన్యాలు ఆహారంలో భాగంగా చేసుకోవాలన్నారు. చిన్న పిల్లల్లో కూడా మధుమేహం వస్తుందని పిల్లలు ఎక్కువగా ఫోన్ వాడకుండా అవుట్‌డోర్ గేమ్స్ ఎక్కువగా ఆడాలన్నారు. దైనందిన జీవితంలో మనం చేసే స్వల్ప మార్పులతో మన ఆరోగ్యం బాగుపడుతుందన్నారు. భవిష్యత్తులో డయాలసిస్, గుండె సంబంధిత చికిత్సలు చేసుకోవాల్సిన అవసరం ఉండదన్నారు. రెగ్యులర్‌గా షుగర్, బిపి లను చెక్ చేసుకోవాలన్నారు. డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రామారావు మాట్లాడుతూ మధుమేహం వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించామన్నారు. ఖమ్మం జిల్లాలో 55,829 మంది షుగర్ వ్యాధి గ్రస్తులను గుర్తించి ప్రతి నెల మందులను పంపిణీ చేస్తున్నామన్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులో కలెక్టర్ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. మహిళా మార్ట్ ద్వారా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆరోగ్యకరమైన సహజసిద్ధ ఉత్పత్తుల ప్రదర్శనను సందర్శించారు. ఎస్ఆర్ గార్డెన్స్ నుంచి కలెక్టరేట్ వరకు మధుమేహ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు. మధుమేహం ఆరోగ్యకరమైన జీవనశైలిపై ఆట పాటల ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో చందునాయక్, డిసిహెచ్ఎస్ రాజశేఖర్, వైద్యాధికారులు గణేష్, సీతారాం, వేణుగోపాల్, వైద్య కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/సత్తుపల్లి: ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ, అభివృద్ధి ప్రదాత, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయంలో అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు దయానంద్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులు, బాలింతలు, గర్భిణీలకు పాలు, పండ్లు, బ్రేడ్ అందజేశారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని పాత సెంటర్, బస్టాండ్ ఏరియాలలో పేదలు, యాచకులకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. అదేవిధంగా సదాశివునిపాలెం, బేతుపల్లి, గంగారం, తాళ్ళమడ తదితర గ్రామాలలో తుమ్మల జన్మదినం సందర్భంగా అభిమానులు కేక్ కట్ చేసి మంత్రి తుమ్మలకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శివ వేణు, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు, సీనియర్ నాయకులు చలసాని సాంబశివరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలరాణి, దొడ్డా శ్రీనివాసరావు, వినుకొండ కృష్ణ, పింగుల సామ్యూల్, కమల్ పాషా, చల్లగుళ్ళ కిట్టు, టోపీ శ్రీను, మోరంపూడి జగన్, రామ్మోహన్ రెడ్డి, దేవగిరి అక్కిరెడ్డి, చింతల వెంకటరెడ్డి, పువ్వాళ్ళ ఉమ తదితరులున్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి








ప్రజాపక్షం/ మధిర : రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్‌రావు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పిఆర్‌టియు కార్యాలయంలో మండలశాఖ ఆధ్వర్యంలో మండల శాఖ అధ్యక్షులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా మండల శాఖ ఆధ్వర్యంలో గత సంవత్సరం కాలంగా చేపట్టిన కార్యకలాపాల నివేదికను మండల ప్రధాన కార్యదర్శి పోలే సుధాకర్ సమావేశంలో ప్రవేశపెట్టగా చర్చ అనంతరం సభ్యులందరూ నివేదికను ఆమోదించారు. అనంతరం కట్టా శేఖర్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తుందని, ఎన్నికల ముందు ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోకపోవడం శోచనీయమని అన్నారు. ఉపాధ్యాయులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బులు చెల్లించకపోవడం ఉద్యోగ విరమణ చేసి సంవత్సరం గడిచినా కూడా ఫెన్షనర్ బెనిఫిట్స్ చెల్లించకపోవడం ఐదు డిఎలు పెండింగ్‌లో ఉంచటం, సిపిఎస్ రద్దు చేయపోవడం, పిఆర్‌సి ప్రకటించకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయు లు తీవ్ర నిరాశ ఆందోళనతో ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే పిఆర్‌టియు ఆధ్వర్యంలో త్వరలోనే ఉద్యమ కార్యాచరణ చేపట్టి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్.బ్రహ్మారెడ్డి, రాష్ట్ర బాధ్యులు ఎస్కే మదార్, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్‌వి రవికుమార్, కొమ్ము శ్రీనివాసరావు, మధిర మండల అధ్యక్ష, ఎర్రుపాలెం మండల శాఖ అధ్యక్షులు బొగ్గుల మదన్మోమన్‌రెడ్డి, మహిళా బాధ్యులు పిడిపి జ్యోతి, అనుసూయ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన డిఈవోని కలిసిన ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు




ప్రజాపక్షం/కొణిజర్ల: ఖమ్మం జిల్లా డిఈవోగా నూతనంగా నియమితులైన చైతన్య జైన్‌ని మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా ప్రైవేట్ స్కూల్ సమస్యలపై ఖమ్మం డిఈవో ఆఫీస్ నందు చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రైవేటు స్కూల్స్ అస్సోసియేషన్ అధ్యక్షులు గుర్రం కాంతారావు(బిబిఎం స్కూల్), స్టేట్ సెక్రటరీ రమణ(న్యూఎరా), స్టేట్ ఫౌండర్ ప్రెసిడెంట్ వీరన్న(బేబిమూన్), ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొనతం ఉమాశంకర్(సమత సూపర్ జెమ్స్ స్కూల్), ప్రవీణ్(బాలభారతి), ప్రసన్న(యూనివర్శల్), మతిన్(ఆక్స్ఫర్డ్ స్కూల్), భాస్కర్(ట్రైనీ టాట్), శ్రీకాంత్(విన్ ఫీల్డ్), కార్తీక్(న్యూ విజన్), ఇంకా అనేక మంతి స్కూల్ కరస్పాండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# సారపాకలో వాహనాల తనిఖీ



ప్రజాపక్షం/బూర్గంపాడు: సారపాకలో పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో బూర్గంపాడు అదనపు ఎస్ఐ నాగబిక్షం, ట్రైనీ ఎస్ఐ దేవ్‌సింగ్‌లు వాహనాలను తనిఖీలు చేశారు. శనివారం పెండింగ్ చలానాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ వాహన తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా నాగబిక్షం మాట్లాడుతూ మీ వాహనాలకు పెండింగ్‌లో ఉన్న చలానాలు కట్టాలని, అదే విధంగా మద్యం తాగి వాహనాలను నడపవద్దని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెంట్ ధరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలనానరు. ఈ తనిఖీలో కానిస్టేబుల్ కే సురేష్ నాయుడు, మంగీలాల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిర్సా ముండా హక్కుల సాధనలో అగ్రగామి

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : భగవాన్ బిర్సా ముండా ఆదివాసీ హక్కుల సాధనలో అగ్రగామిగా నిలిచారని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఖమ్మం గొల్లగూడెం ఏజిహెచ్‌ఎస్‌లో భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని బిర్సా ముండా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బిర్సా ముండా 19వ శతాబ్దపు చివరిలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఉల్గులాన్ ఉద్యమానికి నాయకత్వం వహించారన్నారు. 1875 నవంబర్ 15న ఝార్ఖండ్ రాష్ట్రంలో ఉలిహాతు గ్రామంలో జన్మించి ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. ఉద్యమ చరిత్రలో బిర్సాముండా స్ఫూర్తిదాయకమైన నాయకుడన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం నవంబర్ 15న జన్జాతీయ గౌరవ దివాస్‌గా ప్రకటించడం గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిడి విజయలక్ష్మి , ఖమ్మం, వైరా ఏటిడివోలు, ఏసిఎంవో, హెడ్‌మాస్టర్లు, ఉపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని పుస్తక పఠనంతో జ్ఞానాభివృద్ధి సాధ్యమని తెలంగాణ ఉద్యోగుల సంఘం జేఏసి రాష్ట్ర కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగిన వారోత్సవాల్లో శనివారం ఏలూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని తెలిపారు. గ్రంథాలయాల్లో చదువుతకున్న ఎంతో మంది నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించారని తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా రెండవ రోజు పుస్తక ప్రదర్శన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కమిటీ కార్యదర్శి జైపాల్, జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కెవిఎస్‌ఎల్ఎన్ రాజు, సెక్రటరీ ఇమామ్, గ్రంథాలయ ఉద్యోగులు భాస్కర్‌రావు, లలితకుమారి, సిహెచ్ శ్రీనివాస్, భూక్యా బాబు, కె. రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలింగ్ క్లాసులు ప్రారంభం

ప్రజాపక్షం/ మధిర : మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ అధ్యయన కేంద్రం ఎల్ఎస్‌సి 094 నందు ఈనెల 16వ తేదీ నుండి 1, 3, 5 సిమిస్టర్ విద్యార్థులకు కౌన్సిలింగ్ తరగతులు ప్రారంభమవుతాయని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మధిర కో ఆర్డినేటర్ డాక్టర్ శీలం ఇందిర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఇండక్షన్ ప్రొగ్రాం నిర్వహించబడుతుందని, విద్యార్థినీ, విద్యార్థులంతా కౌన్సిలింగ్ తరగతులకు హాజరు కావాలని ఆమె అన్నారు.

# జీవిత బీమా చెక్కు అందజేత



ప్రజాపక్షం/వైరా: వల్లెపు గోపినాథ్ అనే వ్యక్తి మే నెలలో సోమవారం బ్రాంచ్ స్టేట్ బ్యాంక్‌లో ఖాతా తీసుకున్నాడు. అదే సమయంలో గోపినాథ్ ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి భీమా యోజన పథకాన్ని తీసుకున్నాడు. అయితే ఆగస్ట్ నెలలో గోపినాథ్ చనిపోవడం జరిగింది. అతని కుటుంబానికి గవర్నమెంట్ ఎస్‌బిఐ తరపున రూ.2లక్షల జీవిత భీమా చెక్కును ఆయన తల్లిదండ్రులకు సోమవారం బ్రాంచి మేనేజర్ వేణు శనివారంఅందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ వేణు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజనా చేసుకోవాలని మేనేజర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది భరత్ రాకేష్, వినియోగదారుల కేంద్రం నిర్వాహకులు స్నేహలత, వెంకట్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/వైరా: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు శనివారం వైరా మండలం గొల్లపూడి గ్రామంలోని వృద్ధాశ్రయంలో నిర్వహించారు. కాంగ్రేస్ జిల్లా నాయకులు శ్రీరామనేని విజయభాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పలువురు కాంగ్రేస్ నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లమల వీరభద్రం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, పఠాన్ జాని, ఉదారపు పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ మొక్కను కాపాడాల్సిందే..



ప్రజాపక్షం/నేలకొండపల్లి: ప్రతీ మొక్కను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందని నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య సూచించారు. మండలంలోని అప్పలనరసింహాపురం లోని నర్సరీని శనివారం పరిశీలించారు. సిబ్బంది కి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం ను నేరవేర్చేందుకు ప్రతీ ఒక్కరూ పాటుపడాలని సూచించారు. స్థానిక బ్లాక్ ప్లాంటేషన్ లో నాటిన 6 వేల మొక్కలను సంరక్షించాలని అన్నారు. ప్రతీ మొక్క కు పెన్సింగ్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రహదారు వెంట నాటిన మొక్కల పెంపకం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రతీ పల్లె పచ్చటి వాతావరణంతో కళకళలాడేలా మొక్కలు నాటాలన్నారు. నాటిన ప్రతీ మొక్క కు లెక్క చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇబ్రీహిం, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ పగిడికత్తుల గోపి పాల్గొన్నారు.

# మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా**
**- సింగరేణి అధికారులతో కలిసి ఏర్పాట్లు పరిశీలన**





**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కొత్తగూడెం మెగా జాబ్ మేళాను తీర్చి దిద్దుతున్నామని, నిరుద్యోగ యువతీ యువకులు ఈ మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో ఆదివారం జరిగే మెగా జాబ్‌మేళా ఏర్పాట్లను సింగరేణి డైరెక్టర్ పిఅడ్‌పి కె వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా మేనేజర్ షాలేమ్ రాజ్ తదితర అధికారులతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు దాదాపు 65కి పైగా కంపెనీలు తరలివస్తున్నాయని, ఇప్పటికే సమారు 5 వేల మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారని చెప్పారు. కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సింగరేణి యాజమాన్యం సహకారంతో జాబ్‌మేళాను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భారీస్థాయిలో జరగనున్న ఈజాబ్ మేళాతో ఈ ప్రాంత ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. ఇప్పటికే పలువురు రిజిష్టన్ చేసుకున్నారని, పేర్లు నమోదు చేసుకోని వారి కోసం క్లబ్ ఆవరణలో నేరుగా రిజిష్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. సింగరేణి ఎస్ఓ 2 జిఎం కోటి రెడ్డి, ఏజిఎం సివిల్ రామకృష్ణ, డిజిఎం పర్సనల్ మోహన్ రావు, ఎస్టేట్ ఆఫీసర్ తావుర్య, గుర్తింపు సంఘ నాయకులు వట్టికొండ మల్లిఖార్జున రావు, నాయకులు కంచర్ల జమలయ్య, సలిగంటి శ్రీనివాస్, ఎండి యూసుఫ్, ధర్మరాజు, గుత్తుల శ్రీనివాస్, వంగా వెంకట్, సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతో మేధోశక్తి పెంపు

**- కార్యదర్శి కరుణ కుమారి**
**- పుస్తక ప్రదర్శన, ర్యాలీ**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** పుస్తక పఠనం మేధోశక్తిని ఎంతగానో పెంచుతుందని, చిరిగిన చొక్కా అయినా తొడుక్కో గానీ ఓ మంచి పుస్తకాన్ని కొనుక్కోని చదువుకు అని పెద్దలు అన్నారని జిల్లా గ్రంధాలయం సంస్థ కార్యదర్శి కె.కరుణకుమారి అన్నారు. జాతీయ 58వ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా రెండో రోజైన శనివారం పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ పాఠశాలకు చెందిన సుమారు 400 మంది విద్యార్థులు ఈ పుస్తక ప్రదర్శనలో పాల్గొని వివిధ పుస్తకాలు గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కరుణ కుమారి మాట్లాడుతూ పుస్తక పఠనంతోనే విద్యార్థుల భవిష్యత్ ఆధారపడి ఉందని, ప్రతీ ఒక్కరూ గ్రంధాలయాన్ని ఉపయోగించుకుని ఇక్కడ అందుబాటులో ఉన్న పలు రకాల పుస్తకాలను చదువుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. పుస్తకాల విలువను చాటి చెప్పేందుకు పోస్టాఫీస్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. గ్రంధాలయాలు విజ్ఞాన నిలయాలని, ఇవి దేవాలయాలతో సమానం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర కళాశాల అధ్యాపకురాలు పద్మ, గ్రంధపాలకురాలు మణి మృధుల, మధుబాబు, రుక్మిణి, గ్రంధాలయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులు మంచి మార్కులతో పాసవ్వాలి



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** చిరాకు ఫౌండేషన్ ఎన్నారై సంస్థ వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూలూరుపాడు నందు పదవ తరగతి చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్స్ ను 42 మంది విద్యార్థినీ విద్యార్థులకు వితరణ చేశారు. పదవ తరగతి లో మంచి మార్కులతో పాస్ అవ్వటానికి చక్కటి స్టడీ మెటీరియల్‌ను ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం విద్యార్థులకు 42 మంది విద్యార్థులకు సుమారుగా 12 వేల రూపాయల విలువ కలిగిన స్టడీ మెటీరియల్‌ను చిరాగ్ ఇంటర్నేషనల్ ఎన్నారై సంస్థ వారు కొత్తగూడెంలో ఆ సంస్థ ఆర్గనైజింగ్ సెక్రటరీ పార్వతమ్మ, సంధ్యారాణి వారి యొక్క ప్రోత్సాహంతో మా పాఠశాల సురపనేని శాంత కుమారి సహకారంతో ఈ విద్యార్థిని విద్యార్థులకు పదవ తరగతి సులభతరమ్మగా పాస్ అవుటకు ఎంతగానో ఉపయోగపడతాయని, ప్రధానోపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులకు మీరు కూడా కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాన్ని సంపాదించి మీరు చదువుకున్న పాఠశాలకు రుణం తీర్చుకునేలా భవిష్యత్తులో ఎదగాలని నలుగురికి సహాయపడాలని సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని భవిష్యత్తులో తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని మీ గ్రామానికి చక్కటి పేరు తీసుకురావాలని భవిష్యత్తులో మీరు ఎదిగి నలుగురికి సహాయపడేలా ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి .లక్ష్మీ నరసయ్య, సీనియర్ సహో ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, నిమ్మగడ్డ ఉమా, సూరపనేని శాంత కుమారి, నంద్రు గురుమూర్తి, గుడిపూడి వెంకటేశ్వర్లు, ఉమా మహేశ్వరి, లలితా, అరుణకుమారి, బోడా కృష్ణ , ప్రతాప రెడ్డి, ఉదయ సేత్, ఉపేంద్రమ్మ పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# మావోయిస్టు ప్రాంత ఆదివాసీ ప్రజల సంక్షేమమే పోలీసుల ధ్యేయం

**- 250 కుటుంబాలకు నిత్యవసరాల పంపిణీ**



**ప్రజాపక్షం/చర్ల :** మావోయిస్టు ప్రభావిత ప్రాంత ఆదివాసీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి జిల్లా పోలీసులు ప్రధాన లక్ష్యమని అడిషనల్ ఎస్‌పి ఆపరేషన్స్ నరేందర్ అన్నారు. చర్ల మండల పరిధిలోని చత్తీస్‌గడ్ సరిహద్దు గిరిజన గ్రామాలైన బక్కచింతల పాడు, కిష్టాపురం, వీరాపురం, రాళ్లపురం, తిమ్మిరిగూడెం, కమలాపురం గ్రామాల ప్రజలకు తిమ్మిరి గూడెంలో ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెస్టేలే కంపెనీవారి సౌజన్యంతో సుమారు 250 కుటుంబాల వారికి నిత్యవసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏఎస్‌పి విక్రాంత్ కుమార్ సింగ్, సిఆర్‌పిఎఫ్ 141 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ వివేక్ రంజన్, చర్ల సిఐ రాజు వర్మ, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ ఇతర పోలీస్ అధికారులతో కలిసి ఆయన మాట్లాడారు. ఏజెన్సీ ప్రజలకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య, వైద్యం, రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటి వరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అనంతరం ఏఎస్‌పి రోహిత్ రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివశించే ఆదివాసీలు తమ ఆరోగ్యాల పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. దోమల వల్ల డెంగీ, మలేరియా వంటి విషపూరిత జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అభివృద్ధి నిరోధకులైన మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించరాదని కోరారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎవరైనా పోలీసులకు సహకరిస్తే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మారుమూల ఏజెన్సీ ప్రజలలకు నిత్యవసరాలు వస్తువులు అందించేందుకు ముందుకొచ్చిన నెస్టీలీ కంపెనీ వారిని ఈ సందర్భంగా అభినందించారు.

# ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇలాగే ఎన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో తుమ్మల నాగేశ్వరరావు ముందుంటారన్నారు. పార్టీలకతీతంగా అభివృద్దే ధ్యేయంగా పని చేస్తారని కొనియాడారు. పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటారన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోవింద్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్, నాయకులు కృష్ణారెడ్డి, బోజ్యానాయక్, ఉప్పతల ఏడుకొండలు, సారేపల్లి శేఖర్, బుంగ శ్రీను, అన్వర్, కృష్ణవేణి, ఇస్లావత్ రుక్మిణి పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్‌లో మరమ్మతులు చేపట్టండి



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** స్థానిక మార్కెట్ యార్డ్‌లో మరమ్మతులు చేపట్టాలని మండల అఖిలపక్ష రైతు సంఘం నాయకుడు, మండల టిడిపి అధ్యక్షులు అయినవారాధి సత్యనారాయణ అన్నారు. శనివారం రైతు సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్‌ను సందర్శించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ ఆవరణలో పిచ్చి మొక్కలతో దర్శనమిస్తుందని, అదే విధంగా సిసి రోడ్డు గుంటల మయమైందని, వే బ్రిడబ్జి గోదాంపై కప్పు నిర్మాణం శిథిలావస్థకు చేరిందని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలన్నారు. రైతులకు కావలసిన పట్టాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి చేపలమడుగు వెంకటేశ్వర్లు, కిలారి ప్రసాద్, బోడెం గోపాలకృష్ణ, కోడుమూరు సత్యనారాయణ, మల్లేష్, ఇప్పర్ల వెంకటేశ్వర్లు, వేణు, కిరణ్, తేజ, తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్‌యు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/కారేపల్లి:** ఖమ్మం నగరంలోని పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా 23వ మహాసభలు జయప్రదం చేయాలని పిడిఎస్‌యూ కారేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి సెంటర్ వరకు ప్రదర్శన శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన ఖమ్మం జిల్లా 23వ మహాసభ ఖమ్మంలో జెడ్‌పి హాల్‌లో నిర్వహించబోతున్నామని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సందర్భంగా ఖమ్మం నగరంలోని పిడిఎస్‌యూ 23 మహాసభలకు సభాధ్యక్షులుగా గోకనపల్లి మస్తార్, పిడిఎస్‌యూ జిల్లా కార్యదర్శి ప్రారంభో ఉపన్యాసం, ఐవి రమణ, మాజీ పిడిఎస్‌యూ రాష్ట్ర నాయకులు ముఖ్య వక్తలు రవి, మారుతి, స్పర్శ అధ్యయన వేదిక కాకి భాస్కర్, ఎం తిరుమల, పి మహేష్, పిడిఎస్‌యు రాష్ట్ర జాతీయ నాయకులు కోల లక్ష్మీ నారాయణ, ఎస్‌వి శ్రీకాంత్, పి నాగరాజ్, చిర్ర రవి, గొర్రెపాటి రమేష్, పరకాల లక్ష్మి, దేవిశెట్టి విజయ్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో పిడిఎస్‌యూ నాయకులు భాను, అజయ్, సంజయ్, లోకేష్, అఖిల్, రాజు, జీవన్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# నామా నరేష్‌ను కఠినంగా శిక్షించాలి



**ప్రజాపక్షం/కారేపల్లి:** జరపల సందీప్తి ఆత్మహత్యకు బాధ్యుడైన నామా నరేష్‌ను వెంటనే కఠినంగా శిక్షించాలని ప్రగతి శీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై జానకి డిమాండ్ చేశారు. శనివారం ఆమె మాట్లాడుతూ గేట్‌రేలకాయలపల్లికి చెందిన 20 సంవత్సరాల ఎస్టి జరపల సందీప్తి అనే అమ్మాయిని ఆ ప్రాంతంలో ఆర్ఎంపిగా పని చేస్తున్న నామా నరేష్ అనే వ్యక్తి ప్రేమ పేరుతో వంచించి అమ్మాయిని మోసం చేసి చనువుగా ఉండి ఇద్దరు కలిసి దిగిన ఫోటోలతో అమ్మాయిని బ్లాక్ మెయిల్ చేస్తూ మానసిక వేధింపులకు బెదిరింపులకు గురి చేస్తూ అమ్మాయి జీవితంతో చెలగాటం ఆడుకున్నారని ఆరోపించారు. అంతటితో ఆగకుండా తన వద్ద ఉన్న ఫోటోలను తన ఫ్రెండ్స్‌కు సోషల్ మీడియాలో కూడా పోస్టులు పెట్టడం మూలంగా పరువుతో తీవ్ర ఆవేదనకు గురి అయ్యి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుందని, గతంలో ఈ విషయంలో అతనిపై కేసు నమోదైన తన ప్రవర్తనలో మార్పు రాక పోగా అమ్మాయిని నానా వేధింపులకు గురి చేశాడని ఆరోపించారు. సందీప్తి ఆత్మహత్యకు బాధ్యుడైన నామా నరేష్‌ను వెంటనే అరెస్టు చేసి ఎస్టి, ఎస్టీ అట్రాస్టిక్ కేసు అతనిపై నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సందీప్తి కుటుంబానికి తల్లిదండ్రులకు ప్రభుత్వం ద్వారా తగు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఇసుక టిప్పర్ల పట్టివేత



**ప్రజాపక్షం/పాల్వంచ :** అక్రమంగా, అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న టిప్పర్లు, ట్రాక్టర్‌ను రెవిన్యూ అధికారులు శనివారం పట్టుకొన్నారు. పక్కా సమాచారం మేరకు పట్టణ, మండల ఆర్ఐలు రవి కుమార్, నలీన్‌కుమార్‌లు భద్రాచలం రహదారి నుండి కొత్తగూడెం వైపునకు వెళుతున్న టిజి 28 టి 2604, టిజి 28 టి 1818 అను నెంబర్‌లు గల రెండు అక్రమ ఇసుక టిప్పర్లను ఇందిరానగర్ పెట్రోల్ బంక్ సమీపంలో, రటాక్టర్‌ను శ్రీనివాసకాలనీ సమీపంలో పట్టుకొని తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు.

# నవభారత నిర్మాణం కోసం కృషి చేసిన వ్యక్తి వల్లభాయ్ పటేల్

**- యూనిటీ మార్చ్ పాదయాత్ర ప్రారంభించిన కలెక్టర్**




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** నవభారత నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన మహా వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయన అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరూ పయణించాలని. అదే విధంగా శనివారం జన్జాతీయ గౌరవ దివస్, బిర్సా ముండా జయంతిని జరుపుకోవడం కూడా ఎంతో గప్ప విషయమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఆవరణలో కేంద్ర యువజన సర్వీసులు, క్రీడా వ్యవహారాల మంత్రిత్వశాఖ, మేరా యువ భారత్ ఖమ్మం సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్దార్ వల్లభాయ్ పటేల్, భరతమాత చిత్రపటాలకు జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి నివాళ్లర్పించి ఐక్యత పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలో స్వేచ్ఛా కోసం తపించేవారని, ఎన్ని భాషలు మాట్లాడినా, ఎన్ని ప్రాంతాలు ఉన్న మనమంతా ఒక్కటే అని చాటి చెప్పారని వివరించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటిగా చేయడంలో సర్దార్ వల్లభాయ్ కృషి చేశారని చెప్పారు. దేశ ప్రజలను చైత్య పరిచి ఒక్కతాటి పైకి నడిపించిన మహనీయుడు అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రజలు ఆయన ఆశయాల సాధన కోసం పనిచేయాలన్నారు. భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడానికి ప్రతీ పౌరుడు దేశీయ ఉత్పత్తులను ఉపయోగించుకోవాలని, దేసానికి సహకరించాలని ప్రతీ ఒక్కరితే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మేరా యువభారత్ ఖమ్మం జిల్లా అకౌంట్స్ అధికారి కే భాను చందర్ మాట్లాడుతూ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం మేరా యువ భారత్ ఆధ్వర్యంలో యూనిటీ మార్చ్ 2025 సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరిచుకుని జరిపే కార్యక్రమం అన్నారు. ఈమార్చ్, ఏక్ భారత్‌శ్రేష్ట భారత్ స్పూర్తిని జరుపుకుంటూ దేశ ఐఖ్యతను చాటి చెబుతుందని తెలిపారు. ప్రతీ జిల్లా వ్యాప్తంగా యూనిటీ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని దీనిలో భాగంగా శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి షేక్ అబ్దుల్ రెహ్మాన్, డివైఎస్ ఓ పరందామిరెడ్డి, ఎస్‌సిసి నయూబ్ జుబేదార్ లక్ష్మ ణ్, జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ డా. వేముల కామేశ్వరరావు, ఇడి కాలేజీ ప్రిన్సిపల్ పద్మ, మేరా యువభారత్ ఖమ్మం జిల్లా కన్వీనర్ బి గోపీ కృష్ణ, బి ప్రభాకర్ రెడ్డి, జాగృతి యూత్ అసోసియేషన్ సయ్యద్ షారూక్ ఇమ్రాన్, మహిళా సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు సుమారు వెయ్యి మందికి పైగా విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిర్సా ముండా జయంతి



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** గిరిజన వీరుడు, స్వాతంత్ర్య పోరాట యోధుడు భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం జన్‌జాతీయ గౌరవ్ దివాస్ కార్యక్రమాల్ని నిర్వహిస్తోంది. ఈ గిరిజన నాయకుడి పోరాటం, వారసత్వాన్ని స్మరించుకుంటూ జూలూరుపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ అజయ్ అధ్యక్షతన బిర్సా ముండా చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తుమ్మల జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/భద్రాచలం :** వ్యవసాయ, మార్కెటింగ్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను భద్రాచల మండల కాంగ్రెస్ అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు అధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా పొదెం వీరయ్య క్యాంపు కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. అనంతరం రామాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో తుమ్మలకు 72 సం. రావడంతో 72 కొబ్బరి కాయలను కొట్టి తుమ్మలకు భగవంతుడు ఆయురారోగ్యాలు కలుగజేయాలని పూజలు చేశారు. పేదలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు రసూల్, యశోద రాంబాబు, దేశప్ప, సాంబయ్య, రామ్మోహన్ రెడ్డి, సుబ్బారావు, శ్వేత, జయమ్మ, పద్మప్రియ, రాణి,మణి, గౌరి, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విహార యాత్రకు తరలిన తలసేమియా చిన్నారులు

**-మానసిక ఉల్లాసంతో ఆరోగ్యం**
**-అడిషనల్ డిసిపి విజయ్‌బాబు**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రతి ఒక్కరూ మానసిక ఉల్లాసంతో జీవిస్తే ఆరోగ్యవంతులుగా ఉంటారని ఖమ్మం సిటిసి అడిషనల్ డిసిపి ఇ. విజయ్‌బాబు తెలిపారు. శనివారం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్ల బీచ్ విహార యాత్రకు తీసుకెళ్లారు. బీచ్ వద్ద చిన్నారులకు సదుపాయాలు కల్పించిన అడిషనల్ డిసిపి మాట్లాడుతూ తలసేమియా చిన్నారుల ఆరోగ్యంతో పాటు వారిలో ఉత్సాహాన్ని నింపేందుకు సంకల్ప సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. చిన్నారులకు తమ లోపాన్ని గుర్తు చేయకుండా నిత్యం సరదాగా సాధారణ వ్యక్తుల్లా గడిపేలా తల్లిదండ్రులు వ్యవహరించాలన్నారు. చిన్నారుల కోసం సేవా కార్యక్రమాలతో పాటు వారి అవసరాలను గుర్తించి తీరుస్తున్న సంకల్పకు ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలన్నారు. చిన్నారులతో ఒక రోజు గడపటం మానసిక తృప్తిని ఇచ్చిందని వీరి కోసం తన వంతుగా సంకల్పతో కలిసి మరిన్ని కార్యక్రమాలు చేపడతానని అడిషనల్ డిసిపి హామీ ఇచ్చారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ అనిత మాట్లాడుతూ ప్రతి ఏడాది సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులను విహార యాత్రలకు తీసుకెళ్తుంటామన్నారు. చిన్నారులు బీచ్‌లో సరదాగా గడపటం తమకు చాలా సంతృప్తిని ఇస్తుందని వారిని సంతోషంగా ఉంచడమే తమ సంస్థ లక్ష్యమన్నారు. బీచ్ వద్ద చిన్నారుల కోసం సౌకర్యాలు కల్పించిన అడిషనల్ డిసిపి విజయ్‌బాబుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బీచ్ వద్ద తలసేమియా చిన్నారులు సరదాగా ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షురాలు పి. పావని, బాధ్యులు పి. రవిచందర్, ఉదయ్‌భాస్కర్, వంశీ కిరీటి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ కింద పడి యువకుడి మృతి





**ప్రజాపక్షం/వైరా:** తెల్లతెల్లవారుజామున లేచాడు. కుటుంబ సభ్యుల కళ్లముందే ఇళ్లు మొత్తం కలదిరిగాడు. కొద్ది నిముషాల్లోనే బయటికి వెళ్లిన యువకుడు మరణించాడు అనే వార్త ఒక్కసారిగా ఆ కుటుంబంలో గుండెల పగిలేలా వినిపించింది. ట్రాక్టర్ నేర్చుకునేందుకు వెళ్లిన యువకుడు ప్రమాదవశాత్తు రోటోవేటర్ క్రిందపడి ట్రాక్టర్ ఇంజన్ వెనుకభాగంలో ఉన్న బల్లపై కూర్చొన్న యువకుడు చిర్రా హరీష్ (24) ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఇంజన్‌కు రోటోవేటర్‌కు మధ్య పడి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన వైరా మండలం పుణ్యపురం గ్రామంలో చోటు చేసుకుంది. పుణ్యపురం గ్రామంలో వాకదాని కృష్ణయ్యకు చెందిన ట్రాక్టర్ వాకదాని వెంకన్న పొలంలో రోటోవేటర్ వేసేందుకు శనివారం కృష్ణయ్య కుమారుడు వాకదాని అప్పారావు వెళ్లారు. ట్రాక్టర్ నేర్చుకోవాలనే కూతుహలంతో అప్పారావుతో కలిసి హరీష్ పొలానికి వెళ్లాడు. అయితే అప్పారావు ట్రాక్టర్ నడుపుతూ రోటోవేటర్ వేసే సమయంలో హరీష్ ట్రాక్టర్ ఇంజన్ వెనుక ఉన్న బల్లపై కూర్చొన్నాడు. ప్రమాదవశాత్తు హరీష్ ఆ బల్లపై నుంచి జారి ట్రాక్టర్‌కు రోటోవేటర్‌కు మధ్య పడిపోయాడు. దీంతో హరీష్ పై నుంచి రోటోవేటర్ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రోటోవేటర్ హరీష్ పై నుంచి వెళ్లడంతో అతని మృతదేహం గుర్తుపట్టే లేనివిధంగా తయారైంది. ఈ విషయాన్ని తెలుసుకున్న సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ సంఘటనపై ఎస్సై విచారణ చేపట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు కమ్మ వన సమారాధన

**-భారీ ఏర్పాట్లు**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మంలో ఆదివారం జరగనున్న కార్తీక మాస కమ్మ వన సమారాధనకు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది కార్యక్రమం మరింత ఘనంగా నిర్వహించేందుకు కమ్మ మహాజన సంఘం ప్రత్యేక ప్రణాళికలు చేపట్టారు. ఖమ్మం నగరంలోని గొల్లగూడెం కొత్తగూడెం రోడ్డులో ఉన్న చెరుకూరి వారి మామిడి తోటలో వన సమారాధనకు ఏర్పాట్లు చేశారు. సుమారు 16 ఎకరాల్లో పూజా స్థలం, శివాలయం సెట్టింగ్, సభా వేదిక, సాంస్కృతిక కార్యక్రమాల వేదికలు, భోజనశాలలు, ఎన్‌టిఆర్ ఫోటో గ్యాలరీ, మహిళలు, పిల్లల కోసం ప్రత్యేక పోటీ ప్రాంగణాలు, కబడ్డీతో సహా పలు క్రీడల కోసం ప్రత్యేక మైదానాలు సిద్ధం చేశారు. వాహనాల రద్దీ దృష్ట్యా 45 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. ఖమ్మం నగరంతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి వచ్చే వారి కోసం ప్రత్యేకంగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రూట్ మ్యాపులను ఏర్పాటు చేశారు. ఈ వన సమారాధనలో భక్తి కార్యక్రమాలు, దేవతరాధనలు, పిల్లలకు గేమ్స్, మహిళలకు పోటీలు, వంటల పోటీలు, ఫ్యాన్సీ డ్రెస్, సాంస్కృతిక ప్రదర్శనలు, తెలుగు సంప్రదాయ కళలను ప్రతిభింభించే వినోద కార్యక్రమాలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. సినీ కళాకారులతో సంగీత విభావరి, కబడ్డీ సహా పలు క్రీడా పోటీలను నిర్వహించనున్నారు. సమాజంలో ఏకతా భావం, బంధుత్వం, పరస్పర అవగాహన పెంపొందించేందుకు వేదికగా ఖమ్మం వన సమారాధన నిలవనుందన్నారు. ఈ వన సమారాధనకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకాచౌదరి, ఎంఎల్‌సి తాతా మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మాజీ ఎంపి నామ నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ వన సమారాధనకు 20వేల నుంచి 30వేల మంది హాజరుకానున్నట్లు కమిటీ బాధ్యులు తెలిపారు. ఖమ్మం ఆధ్వర్యంలో వన సమారాధనను విజయవంతం చేసేందుకు కమిటీలను ఏర్పాటు చేసి సకల సౌకర్యాలను సిద్ధం చేశారు.

# వైరా మున్సిపాలిటీ మేనేజర్ సుధాకర్ బదిలీ

**-ప్రజాపక్షం వరుస కథనాలతో ఖమ్మంకు బదిలీ చేసిన అధికారులు**



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ ఖమ్మం మున్సిపాల్ కార్పొరేషన్‌కు బదిలీ అయ్యారు. ప్రజాపక్షం దినపత్రిక వరుస కథనాలతో మేనేజర్ సుధాకర్ వ్యవహార శైలిని పదేపదే ప్రచురించడం జరిగింది. ఈ కథనాలను స్పందించిన అధికారులు మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న సుధాకర్‌ను ఖమ్మం కార్పొరేషన్‌కు బదిలీ చేశారు. వైరా మున్సిపాల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఆయన ప్రవర్తన విధానంలో మార్పులు మున్సిపాల్ కార్మికుల మధ్య వర్గ విబేదాలు చేయడంతో పాటు తన ఇష్టానుసారంగా నేను చెప్పిందే వేదం అనే విధంగా చేశాడు. మున్సిపాల్ సిబ్బందిల ఇద్దరు వ్యక్తులను తన తొత్తుల్లా పెట్టుకొని వైరా మున్సిపాలిటీలో తన ప్రతాపం చూపించలని చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టడం జరిగిందనే చెప్పవచ్చును. ఇద్దరు వ్యక్తులతో పెట్టుకున్న సంబంధాలతో సాయంత్రం పూట ఖమ్మంలో రకరకాల ఏర్పానట్లు చేసుకోవడం లాంటివి కూడా చేసిన సందర్భాలు లేకపోలేదు. అదేవిధంగా ట్యాక్స్ వసూళ్లలో ఇద్దరు వ్యక్తులతో తన దందానికి కొనసాగించాలని ఆరోపణలు కూడా గుప్పమన్నాయి. ఏది ఏమైనప్పటికి ప్రజాపక్షం వరుస కథనాలతో వైరా మున్సిపాల్ మేనేజర్ సుధాకర్ బదిలీ కావడం పట్ల పలువురు హర్షం తెలిపారు.

# తాటిపూడి గ్రామంలో కుక్కల బెడద..!



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ, మండలంలో కుక్కల గుంపులు గుంపులుగా గ్రామాల్లో తిరుగుతూ ఉన్నాయి. కుక్కల గుంపు చూసి ప్రజలు, పశువులు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కుక్కల నియంత్రణ చేపట్టాలని అధికారులకు, సమస్యలను గ్రామ ప్రజలు వివరించుకుంటున్నారు. వైరా మండలం తాటిపూడి గ్రామంలో కుక్కల గుంపులను చూసి గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గం రెండు రోజుల క్రితం తాటిపూడి గ్రామంలో కుక్కలు పశువులపై పెద్ద ఎత్తున దాడిచేశాయి. ఈ దాడిలో పశువు గేదె చనిపోవడంతో ఆ యజమాని బోరున విలపించాడు. కుక్కల దాడులు చూసి ప్రజలు భయాందోళన పడుతున్నారు. గ్రామాల్లో రాత్రిపూట చీకటి పడితే రోడ్ల మీద తిరగడానికి భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పశువుల పైన దాడి చేసి చంపేస్తున్న కుక్కలను చూస్తే ప్రజలపై కూడా ఇదేవిధంగా దాడులు చేస్తే పిక్కలు పీకేస్తే ప్రాణాలు పోతాయని కూడా ఆందోళన చెందుతున్నారు. అధికారులు జోక్యం చేసుకొని గ్రామాల్లో తిరుగుతున్న కుక్కల గుంపులపై నివారణ చర్యలు చేపట్టి పశువులపై ప్రజలపై దాడులు చేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# డిఏలు, పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి




**ప్రజాపక్షం/కొణిజర్ల:** పెండింగ్‌లో ఉన్న 5 డిఏలు పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తనికెళ్లలో జరిగిన టిఎస్‌యుటిఎఫ్ కొణిజర్ల మండల మహా 12వ మహాసభలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. టిఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్షులు సిహెచ్.వీరస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో షేక్ రంజాన్ , టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు వై.రవికుమార్, టిఎస్‌టియుఎఫ్ మం డల ప్రధాన కార్యదర్శి ఎం.ప్రసాదరావు, డి.శ్రీనివాస్, విజయలక్ష్మి, నీలం లక్ష్మీనారాయణ, ఆరుకుల ప్రసాద్, కోటేశ్వరరావు, మురళీకృష్ణ, రంగన్న, సుగల, కె.రమణ, కె.జ్యోతి, మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కిటీష్ సాహెత్, పద్మజ, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.